# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 03-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:61 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఏడాది కనిష్ఠానికి స్విగ్గీ షేరు

ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ షేరు ధర తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఇవాల్టి ట్రేడింగ్‌లో ఈ షేరు ధర 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు కొద్దిగా కోలుకుని, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో రూ. 11 (3.48 శాతం) నష్టంతో రూ. 305.4 వద్ద ముగిసింది. గత మూడు రోజులుగా షేరు 5.4 శాతం మేర నష్టపోవడం,



## చిలీ, అర్జెంటీనా తీరాల్లో
# భారీ భూకంపం...

- చిలీ, అర్జెంటీనా దక్షిణ తీరాలకు సమీపంలో భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.4గా తీవ్రత నమోదు
- చిలీలో సునామీ హెచ్చరిక జారీ, తీర ప్రాంతాల ఖాళీకి ఆదేశం
- అంటార్కిటికా, చిలీ తీరాలకు అలల తాకిడి ప్రమాదం

దక్షిణ అమెరికా దేశాలైన చిలీ, అర్జెంటీనాల దక్షిణ తీర ప్రాంతాల్లో శుక్రవారం నాడు భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.4గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (%ఖూ+ూ%) వెల్లడించింది. భూకంపం అనంతరం సునామీ హెచ్చరికలు జారీ కావడంతో చిలీ అధికారులు అప్రమత్తమై, తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9:58 గంటలకు (12.58 %+మీ%) ఈ భూకంపం వచ్చినట్లు %ఖూ+ూ% తెలిపింది. అర్జెంటీనాలోని ఉషువాయా నగరానికి దక్షిణంగా 219 కిలోమీటర్ల దూరంలో డ్రేక్ పాసేజ్‌లో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతున ఇది సంభవించినట్లు ఏజెన్సీ పేర్కొంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ భూకంపం వల్ల తక్షణమే ఎలాంటి ప్రాణ నష్టం లేదా గాయాలు సంభవించినట్లు నివేదికలు అందలేదని ఏపీ వార్తా సంస్థ తెలిపింది.

## రాష్ట్రానికి ఇది నవశకం
# చీకటిపై ఆశ గెలిచింది

- అమరావతిలో కీలక ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన
- రాష్ట్రానికి ఇది నవశకం, చీకటిపై ఆశ గెలిచిందన్న ముఖ్యమంత్రి
- ప్రధాని పర్యటన, ప్రసంగంపై సీఎం హర్షం, కృతజ్ఞతలు
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని నిర్మాణంపై నిబద్ధత
- అమరావతి ప్రజల కలల ప్రతిరూపమని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, అమరావతికి ఇది ఒక నవశకమని, చీకటిపై ఆశ గెలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిలో కీలక అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి, ఈ కార్యక్రమానికి విచ్చేసి, ప్రజా రాజధాని అభివృద్ధికి పునాది వేసిన ప్రధానమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు తమకంటూ ఒక రాజధాని ఉండాలని ఆశించారని, దాని కోసం పోరాడారని, ఆ స్వప్నాన్ని నిలుపుకున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని మోదీ స్ఫూర్తిదాయక ప్రసంగం, రాష్ట్ర పురోగతి కోసం మరింత కష్టపడి పనిచేయాలనే తమ నిబద్ధతకు పునరుజ్జీవం కల్పించిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిరంతర మద్దతు, ప్రజలు ఆశించిన రాజధానిని నిర్మించగలమనే విశ్వాసాన్ని మరింత బలపరిచిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అమరావతి కేవలం కాంక్రీటు, ఉక్కు కట్టడం మాత్రమే కాదని, అది రాష్ట్ర ప్రజల కలలకు, ఆశయాలకు నిలువెత్తు నిదర్శనమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను అందరం కలిసికట్టుగా నిజం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు.



## సన్ రైజర్స్ ప్లే ఆఫ్
# ఆశలు గల్లంతు...

- అహ్మదాబాద్ లో గుజరాత్ టైటాన్స్ ఐ సన్ రైజర్స్ హైదరాబాద్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న సన్ రైజర్స్
- 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగులు చేసిన గుజరాత్
- 225 పరుగుల లక్ష్యఛేదనలో 6 వికెట్లకు 186 పరుగులే చేసిన సన్ రైజర్స్
- 38 పరుగుల తేడాతో హైదరాబాద్ టీమ్ ఓటమి

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 38 పరుగుల తేడాతో ఓటమి ఎదురైంది. గుజరాత్ నిర్దేశించిన 225 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. యువ సంచలనం అభిషేక్ శర్మ (74) పోరాట పటిమ కనబరిచినా... అతనికి ఇతర బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించకపోవడంతో సన్‌రైజర్స్ విజయానికి దూరంగా నిలిచిపోయింది. ఈ ఓటమితో సన్ రైజర్స్ ప్లే ఆఫ్ ఆశలు దాదాపు గల్లంతయ్యాయి. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగుల స్కోరును నమోదు చేసింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక
# వేగవంతం చేయాలి



- నిరు పేదలకే ప్రాధాన్యం ఇవ్వాలన్న మంత్రి
- నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదన్న మంత్రి
- అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నా ఇంటి కేటాయింపును రద్దు చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన నిరుపేదలను గుర్తించడంలో జాప్యం చేయవద్దని, ఒకవేళ అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నేడు సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరగాలని, జాబితా 1, 2, 3లతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి గృహాలను కేటాయించాలని దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని, ఒకవేళ ఎవరైనా అనర్హులని తేలితే, నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ వారి ఇంటి కేటాయింపును రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల తుది జాబితాకు సంబంధిత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల్లో 500 ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే, భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని 28 మండలాల్లో భూభారతి సదస్సులునిర్వహించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## చెరువు అభివృద్ధిలో పురోగతి
# కనిపించాలి...

- బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఏవీ రంగనాథ్ ఆదేశాలు
- కోర్టు ఆటంకాలు తొలగడంతో రూ.7 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టిందని వెల్లడి
- వచ్చే బతుకమ్మ పండుగ నాటికి చెరువును సిద్ధం చేయాలని లక్ష్యం
- పనులకు ఆటంకాలు లేకుండా చూడాలని



హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించనున్నారని, ఆయన పర్యటన నాటికి చెరువు అభివృద్ధి పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. న్యాయస్థానం నుంచి అనుమతులు రావడంతో బతుకమ్మ కుంట అభివృద్ధికి ఉన్న ఆటంకాలు తొలగిపోయాయని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్ల నిధులతో చెరువు పునరుద్ధరణ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని కమిషనర్ తెలిపారు.

## ఉగ్రవాదంపై పోరాటానికి కేంద్రానికి విపక్షాల
# సంపూర్ణ మద్దతు ఉంటుంది

- పహల్గామ్ దాడి అనంతర పరిణామాలపై ప్రభుత్వ వ్యూహంపై విమర్శ
- మృతి చెందిన వారికి అమరవీరుల హోదా కల్పించాలని రాహుల్ గాంధీ డిమాండ్
- కులగణన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ హర్షం




పహల్గామ్ ఉగ్రదాడి జరిగి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం వద్ద స్పష్టమైన వ్యూహం కొరవడిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చించినట్లు ఖర్గే తెలిపారు. కులగణనపై తమ డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించడంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. ప్రజా సమస్యలపై నిజాయతీగా పోరాడితే, మొండి ప్రభుత్వమైనా తలవంచక తప్పదని రాహుల్ గాంధీ నిరూపించారని పేర్కొన్నారు.

# తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు మధ్యంతర స్టే పొడిగింపు

- ఏప్రిల్ 17న జారీ చేసిన ఉత్తర్వులను జూన్ 11 వరకు పొడిగించిన ధర్మాసనం
- గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకల ఆరోపణలపై విచారణ
- రీకౌంటింగ్‌లో మార్కుల తగ్గుదలపై వివరాలు సమర్పించాలని టీజీపీఎస్సీకి ఆదేశం
- వేలాది మందితో ముడిపడిన అంశం... తొందరపడలేమని స్పష్టం చేసిన న్యాయమూర్తి

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 నియామక ప్రక్రియపై నెలకొన్న ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ నియామకాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఏప్రిల్ 17న హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం తాజాగా పొడిగించింది. తదుపరి విచారణను జూన్ 11వ తేదీకి వాయిదా వేస్తూ, అప్పటివరకు స్టే కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈరోజు మరోసారి కోర్టు విచారణ జరిపిన న్యాయస్థానం, తీర్పు కోసం ఒత్తిడి చేయవద్దని టీజీపీఎస్సీకి సూచించింది. గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ ఎం. పరమేశ్‌తో పాటు మరో 20 మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు, ఏప్రిల్ 17న నియామకాల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.



శుక్రవారం ఈ వ్యాజ్యం మరోసారి విచారణకు వచ్చింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది రచనా రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) తరఫున న్యాయవాది రాజశేఖర్ తమ వాదనలను వినిపించారు.

# వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ విజయవంతం

తూర్కపల్లి, మే 02(నిజం చెపుతాం) : స్వతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ తేదీ.04-05-2025 ఆదివారం రోజున ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసే వడ్డే ఓబన్న విగ్రవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్కపల్లి మండల వడ్డెర సంగం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లెపు మహేందర్,ఓర్సు బిక్షపతి,దండ్ల పెంటయ్య,విగ్రహ దాత ఇరుగదిండ్ల వెంకటేష్,గొల్లెన శ్రీను,ఎత్తరి గణేష్, పల్లపు నర్సింలు,లక్ష్మయ్య,దండ్ల శ్రీను,పల్లపు రమేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# భీక్య నాయక్ స్మారక స్తూపావిష్కరణ

**- ముఖ్య అతిధిగా కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**





డిండి మే 02, నిజంచెపుతాం :డిండి మండలం జాల్ తండా గ్రామానికి చెందిన సినియర్ కార్యకర్త కామ్రేడ్ రామావత్ బీక్య నాయక్ స్మారక స్తూపావిష్కరణకు ముఖ్య అతిదులుగా కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ జాతీయ నాయకులుమాజీ ఎమ్మెల్యే,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై స్మారక స్తూపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్,ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పల్లె నర్సింహ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, దేపా సుదర్శన్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,మండల కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ, కేశవులు, ఎలిమినేటి హుస్సేన్, నూనె వెంకటేశ్వర్లు,వెంగలయ్య,ఏ ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏనమల్ల నవీన్,శాఖ కార్యదర్శులు వంకేశ్వరం చక్రి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను,రాములు,హన్మంత్,తదితరులు పాల్గొన్నారు

# వడ్ల కొలుగోలు కేంద్రాన్ని సందర్శించిన దేవరకొండ ఆర్డిఓ

డిండి మే2 నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం సాయంతము దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి సందర్శించారు. బుధవారం డిండిలో కురిసిన భారీ వర్షానికి మార్కెట్లోని ధాన్యం తడిసిన దృష్ట్యా, సందర్శించి రైతులకు భరోసా కల్పించారు. రైతులకు సకాలంలో టార్పాలు అందించాలని, మంచి నీటి వసతిని, టెంట్లను ఏర్పాటు చేయాలని ఇతర వసతుల ను కల్పించాలని ,సీఈఓ కు సూచించారు. ధాన్యం మ్యాచర్ ను పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తారని రైతులు దిగులు పడవద్దని ,రైతులకు ధైర్యం చెప్పారు .ఈ కార్యక్రమంలో స్థానిక



తహసిల్దార్ ఆంజనేయులు, సీఈవో బాల్రెడ్డి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మదర్ డైరీకి 50 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలి

**- ఇన్సెంటివ్ తోపాటు 5 నెలల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలి.**

**- తెలంగాణ పాల రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు,కో-కన్వీనర్ పెసరకాయల జంగారెడ్డిలు డిమాండ్.**



ఆలేరు మే 2 (నిజం చెపుతాం)నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీ సంస్థకు ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ పాల రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ నరసింహులు,కో-కన్వీనర్ పెసరకాయల జంగారెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున హయత్ నగర్ లోని మదర్ డైరీ సంస్థలో చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ డైరీ సంస్థ ఐదు బిల్లులు పెండింగ్ లో ఉంచి పాడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు.నష్టాలకు కారణం రైతులు కాదని,పాలకవర్గాలు చేసిన తప్పిదాలే దీనికి కారణమని అన్నారు.పాడి రైతుల కష్టార్జితంతో కూడబెట్టిన ఆస్తులను అమ్మొద్దని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా లీటర్ పాలకు ఐదు రూపాయలు ఇన్సెంటివ్ రైతుల ఖాతాల్లో వేయాలన్నారు.ప్రతి పది రోజులకు ఓసారి పాల బిల్లులు చెల్లించాలని,ప్రైవేటు పాల సేకరణను నియంత్రించి పాల రైతులకు నష్టం జరగకుండా పాల ధరలను పెంచి మదర్ డైరీ సంస్థను కాపాడుకోవాలని అన్నారు.పాడి పశువులకు దాన 50% సబ్సిడీపై ఇవ్వాలి,గడ్డి కోసే యంత్రాలను 80 శాతం సబ్సిడీపై ఇవ్వాలన్నారు.పాడి పశువులకు,పాడి రైతులకు భీమా సౌకర్యం కల్పించి ఆ బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు.భూమిలేని వారికి,వ్యవసాయ కార్మికులకు 90 శాతం సబ్సిడీపై పాడి పశువులను పంపిణీ చేయాలని అన్నారు.పశువుల కొట్టం నిర్మాణానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ ఇవ్వాలని అన్నారు.పాల రైతులకు మూడు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మధుసూదన్ రెడ్డి,పాల రైతు నాయకులు బి.మహేందర్ రెడ్డి,కే.శివరామిరెడ్డి,బండి నాగయ్య,సందిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి ప్రత్యేక కృతజ్ఞతలు

**- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 02(నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రాజకీయ,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ..ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు,తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అందాల పోటీలతో మహిళలను అవమానించవద్దు

**- ప్రపంచ అందాల పోటీల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం సిగ్గు సిగ్గు.**

**- పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత**




ఆలేరు మే 2 (నిజం చెపుతాం)మహిళలు అంటే మన అమ్మలు,మహిళలు అంటే మన బంధువులు,మహిళ లంటే మనకుటుంబం మన సమాజం,మరి మనం చేస్తున్న దేమిటి? మన కుటుంబ పరువును,మన ఇంటి ఇల్లాలు ను బజారుపాలు కీడ్చి అవమాన పర్చడమేమిటి?మహిళల అందాలను వీధిలో పోటీగా పెట్టి ఆదాయాన్ని సమకూర్చుకోవడం సిగ్గు మాలిన పని కాదా?మహిళలంటే దేవతలని,పూజించాలని కీర్తిస్తారు కదా! మరి అలాంటి స్త్రీల అందాలను బజారులో పెట్టడం మన ఇంట్లోని మహిళలను కించపర్చడం,అవమానించడం కాదా అని ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత ప్రశ్నించారు?ఏప్రిల్ 2 (శుక్రవారం) నాడు ఆలేరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఓ అంబేద్కరా మీరే ఉంటే మహిళలకు ఈ దేశంలో జరుగుతున్న అవమానాలను ముఖ్యంగా మహిళల అందాల పోటీలను చూసి తట్టుకునేవారా అని ఆవేదన చెందుతూ,అందాల పోటీలను బే శరత్ గా రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పీ ఓ డబ్ల్యూ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు నల్ల జెండాలతో నిరసనను వ్యక్తం చేశారు.రాకెట్ యుగంలో ఉన్నామని,ఇది స్వతంత్ర దేశంగా అవతరించిందని గొప్పలు చెపుతున్న ఈ కాలంలో,తెలంగాణ లో మహా లక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ను ప్రవేశపెట్టిన రెవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ మహిళల అందాల పోటీలను నిర్వహించడం దీనికి నిదర్శనమో మహిళా లోకం అర్థం చేసుకోవాలని,మహిళల అందాలను బజారు కీడ్చే దుర్మార్గ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ,ఈ అందాల పోటీలను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్,ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీను,గడ్డం లక్ష్మి,ముత్తమ్మ, కొమ్మిడి లత, పంజాల మురళి,ఇక్కిరి సంపత్,చింతకింది సిద్దులు,చిట్టిమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాల కార్మికుల గురించి అవగాహన సదస్సు






అడవిదేవులపల్లి:మే 02(నిజం న్యూస్) ఈరోజు అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఆశ్రిత ఎన్జీవో బాల్య వివాహాల గురించి మరియు బాల కార్మికుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రిత ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ వర్కర్ అయినా రాయుడు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సి హెచ్ ఓ అయినా షాహిద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, మరియు బాల కార్మికులను పనిచేయించడం తప్పు అని అన్నారు. అలాగే ఏమి తెలియని వయసులో పిల్లలకు బాల్యవివాహాలు చేసి వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. వీటన్నిటి మీద అవగాహన లేకనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. అందుకోసమే గ్రామములో ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, మరియు బాల కార్మికుల గురించి అవగాహన సదస్సు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఫౌండేషన్ యువకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే చేతులమీదుగా కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

**- డిండి మండలమునందలి 17 గ్రామ పంచాయతిలకు సంబందించిన 21 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను - అందజేత - తహసీల్దార్ అంబటి ఆంజనేయులు**

**- పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం.**

**- నేనున్నానంటూ నిరుపేదలకు అండగా నిలుస్తున్న దేవరకొండ శాసన సభ్యులు శ్రీ లినేనావత్ బాలు నాయక్లి**





డిండి మే 02, నిజంచెపుతాం : డిండి మండలమునందలి 17 గ్రామ పంచాయతిలకు సంబందించిన 21 లబ్ధిదారులకు నేడు కల్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే గారి అధికారపు క్యాంపు కార్యాలయం నందు దేవరకొండ నియోజక వర్గంలోని డిండి మండలానికి సంబంధించిన చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కల్యాణలక్ష్మి షాదీముబారక్ నిరుపేద ప్రజలకు ఒక వరం అని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కల్యాణలక్ష్మి చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహాయంతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం ఇలాంటి మంచి కార్యక్రమమునకు సరైన సమయానికి నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.పేదలకు కూడా కల్యాణలక్ష్మి / శాదిముబారక్ లాంటి పేదవారి కుటుంబములకు అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు.గత 10 సంవత్సరాల తెరాస పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి పేదవాడికి ఆదుకోవాలనే సంకల్పంతో...గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న చెక్కులను కూడా మంజూరు చేసి, అందించిన సీఎం రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.బి

# ఐఎన్ టియు ఆధ్వర్యంలో షేక్ బడే సాబ్ ఘన సన్మానం

సంస్థాన్ నారాయణపురం,మే2,(తెలంగాణ గళం):చౌటుప్పల్ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో సీనియర్ కార్మికులకు వారి యొక్క శ్రమను గుర్తించి తెలంగాణ లేబర్ సెల్ ఆధ్వర్యంలో లేబర్ సెల్ అధ్యక్షులు ఆర్ ప్రకాష్ గౌడ్,గాంధీభవన్లో శ్రామిక శక్తి అవార్డును షేక్ బడే సాబ్ నారాయణపురం ని మెమొంటో షీల్డ్ తో సన్మానించడం జరిగినది.అదేవిధంగా చౌటుప్పల రాజీవ్ స్మారక భవన్లో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో షేక్ బడేసాబ్,ను ఘనంగా సన్మానించనైనది.సన్మాన కార్యక్రమంలో బోయ రామచందర్,ఐ ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ,యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య,ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా,ఐ ఎన్ టి యు సి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వట్టికోటి శేఖర్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,మే2,(నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టి కోటి శేఖర్ జన్మదిన వేడుకలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వట్టి కోటి శేఖర్,తో కేక్ కట్ చేయించి శాలువా కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు, పాల్గొన్నారు.



# రాఘవపూర్ ను సందర్శించిన మినిస్టర్ ఆఫ్ జనశక్తి ఆ బ్యాంక్ సైంటిస్ట్ మాధవ్

ఆలేరు ఏప్రిల్ 2 (నిజం చెపుతాం ) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోనీ రాఘవపూర్ గ్రామపంచాయతీ నీ మినిస్టర్ ఆఫ్ జనశక్తి ఆ బ్యాంక్ సంబంధించిన సైంటిస్ట్ టి.మాధవ్ శుక్రవారం నాడు సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా 2019 - 20 సంవత్సరంలో నాటిన మొక్కలని బాగా పెంచాలని అందరిని అప్రిసిఏషియన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సెక్రటరీ తిరుమల చారి,ఏపీఓ అరుణ కుమారి,ఈసీ రామచంద్రయ్య చారి,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,కారోబారు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడల వల్ల రిజర్వేషన్ వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్న ఆలేరు ఎస్.ఐ రజనీకర్

ఆలేరు మే 2 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని షారాజీపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నాడు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం వాలీబాల్ క్రీడలను జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ్ మరియు ఆలేరు ఎస్ఐ రజినీకర్ లు ముఖ్య అతిథులు హాజరై ఇట్టి వేసవి క్రీడ పోటీలను ప్రారంభించారు.అనంతరం ఎస్.ఐ రజనీకర్ మాట్లాడుతూ క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ తో ఉజ్వల భవిష్యత్తు ఉందని క్రీడాకారులు శ్రద్ధతో ఈ క్యాంపు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమనికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కిష్టయ్య,మాజీ ఎంపిటిసి రచ్చ రామ్ నరసయ్య,కంటి నాగరాజు,ప్రొఫెషనల్




ఎస్సై ఉపేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు గడసంతల ధుసూదన్,సంజీవరెడ్డి,రాజేశ్వరరావు,దయాకర్,శేఖర్,ఏఎన్ఎం అనూజ తదితరులు పాల్గొన్నారు.ా

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప

చౌటుప్పల్,మే 2 (నిజం చెపుతాం): రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని అన్నారు.చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్



ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు.నన్ను గుర్తించి నాకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో మోడీకి పాలాభిషేకం

మునుగోడు ఏప్రిల్ 02 (నిజం న్యూస్): జాతీయస్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో 1931 సంవత్సరం తర్వాత పటిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన మరియు కులగనణ చేపడుతున్న సందర్భంగా బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్ ఆధ్వర్యంలోమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగననను తప్పులతడకగా చేసి మైనార్టీ ముస్లిం లలో పూర్తి సంఖ్యను చూయించకపోవడం

వారిలో కులాలు చూపించకపోవడం తెలంగాణలో వేలాదిగా చర్చిలు ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో క్రిస్టియన్స్ లేరన్నట్టు కులగణనలను చూపించడం అట్టడుగు వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ ఈబిసి విద్యావంతులకు పూర్తిగా అన్యాయం జరుగుచున్నది అందుచే సంబంధిత అధికారులు తెలంగాణ ప్రభుత్వానికి తలొగ్గ కుండా నిష్పక్షపాతంగా జన కుల గణనలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు





బొలుగూరి రమేష్, పందుల నరసింహ, నీరుడు రాజారాం, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి మాజీద్, మండల కార్యవర్గ సభ్యులు ధామ్ విష్ణు, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బూత్ అధ్యక్షులు జక్కల కృష్ణ, పోలే వెంకటేశ్వర్లు, బొజ్జ రాములు, పిట్టల రాములు, ఆవుల స్వామి, ఈదులకంటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

# పంచాయతీ అధికారుల సమీక్ష సమావేశంలో మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు ఏప్రిల్ 02 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గంలో గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారం, చెప్పటాల్సిన అభివృద్ధి పనులు, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై నల్గొండ యాదాద్రి జిల్లాకు చెందిన డిపిఓలు డిఎల్పిఓలు, నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు, మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి మురుగు కాలువల నిర్వహణ సరిగా ఉండకపోవడం వల్ల దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని పల్లెలు క్లీన్ గా ఉంచాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన ఉందన్నారు... మనిషి ఎక్కువగా అనారోగ్యం పాలు కావడానికి కారణం త్రాగునీరు సరిగా లేకపోవడం మురుగు కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం అని, మురుగు కాలవల నిర్వాహనకు చెత్త సేకరణకు, త్రాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు... గ్రామాలలో త్రాగునీరు శానిటేషన్ ఈ రెండు బాగా చేస్తే ఎటువంటి సమస్య ఉండదన్నారు...గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా సరైన త్రాగునీరు అందించే విధంగా గ్రామ పంచాయతీల సమస్యలు పరిష్కరించే విధంగా ఇక్కడి నుండి మార్పు మొదలు కావాలన్నారు... మనసా వాచా కర్మణా ప్రతి ఒక్కరం కమిట్మెంట్తో పని చేస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు... కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విన్న గౌరవ శాసనసభ్యులు ఆ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వంతో మాట్లాడతామని హామీ ఇచ్చారు...



గ్రామాలలో నెలకొన్న సమస్యలపై నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు తమ అభిప్రాయాలు తెలిపారు... క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అదేవిధంగా చెత్త సేకరణ శానిటేషన్ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు...గ్రామపంచాయతీలో చేపట్టే అక్రమ నిర్మాణాలకు పంచాయతీ కార్యదర్శులు అడ్డగోలుగా అనుమతులు ఇవ్వద్దని సూచన చేశారు... మునుగోడు నియోజకవర్గం లోని ఏడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని త్వరలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ మునుగోడు కార్యక్రమాన్ని తీసుకొని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఈ సమీక్షలో నిర్ణయించారు... చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు... మునుగోడు లో బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరం ఏ రకంగా నైతే ఉద్యమం చేసి వాటిని నిర్మూలించమో అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై పనిచేయాలని కోరారు... గ్రామపంచాయతీ విస్తీర్ణాన్ని బట్టి ఆ విస్తీర్ణంలో 10 శాతం చెట్లను పెంచే విధంగా ముందు ముందు ప్రణాళికలు చేపట్టాలన్నారు.... సమీక్ష సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలు, యాదాద్రి నల్గొండ జిల్లాల డిపిఓ లు, డి ఎల్ పి ఓ లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు...

# కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా కవిత నిజాలు మాట్లాడారు

**- పది ఏళ్లలో కార్మికులకు కవిత ఎందుకు అండగా నిలబడ లేదు..?**
**- కేసీఆర్ చేసిన తప్పులు,అప్పులను కవిత ఏనాడు ఎత్తి చూపించలేదు.??**
**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 02(నిజం చెపుతాం)హైదరాబాద్ లోని సిఎల్పీ మీడియా పాయింట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కల్వకుంట్ల కవితకు తెలంగాణ రాష్ట్రం కార్మికులను ఎప్పటిడైనగుర్తు చేసుకొని కనీసం వాళ్ల గురించి కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కవిత నిజాలు మాట్లాడారు.సామాజిక తెలంగాణ ఇంకా రాలేదని కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్ర తలసరి ఆదాయం కవితకు ఇప్పుడు గుర్తుకు వచ్చింది. పది ఏళ్లలో తన తండ్రి కేసీఆర్ చేసిన తప్పులు,అప్పులును కవిత ఏనాడు ఎత్తి చూపించలేదు. పది ఏళ్లు రైతు బంధుపైన కవిత మాట్లాడలేదు. నిజమైన రైతులకు రైతు బంధు అందడం లేదని ప్రతిపక్షంలో ఉండి ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది. భూమి లేని వారికి సాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆనాడు అడిగితే పట్టించుకోలేదు. మా ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సాయం అందిస్తోంది. పందికొక్కుల్లా పది ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్నారు. అప్పుడు కవితకు గుర్తు లేదా ఇప్పుడు మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రనికి ముఖ్యమంత్రి,పార్టీ అధ్యక్షుడు,వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రులు అన్ని మీ సామాజిక వర్గం దగ్గర ఉన్నప్పుడు కవితకు సామాజిక న్యాయం గుర్తుకు రాలేదా..? సామాజిక తెలంగాణ కోసం కులగణన చేస్తుంటే మీ నాన్న,అన్న ఎందుకు సర్వేలో పాల్గొన లేదు..? పది ఏళ్లలో కార్మికులకు కవిత ఎందుకు అండగా నిలబడలేదు..? ఆర్టీసీ కార్మికులు యాభై రోజులు సమ్మె చేసి ముప్పై మంది చనిపోతే ఎందుకు కవిత ఆనాడు స్పందించ లేదు..? కల్వకుంట్ల కుటుంబంలో తగాదాలు వచ్చి తన ప్రాధాన్యం తగ్గిపోవడం వల్లనే కవిత ఇప్పుడు మాట్లాడుతోంది అని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ ను కవిత ప్రశ్నిస్తే రాష్ట్రం ఇంకోలా ఉండేది. ఇప్పటికైనా కవిత కళ్లు తెరిచి మాట్లాడుతున్నందుకు సంతోషం పడుతున్నము అని అన్నారు.కేసీఆర్ హయాంలోని తప్పులను ఇంకా బయటపెట్టి కవిత తెలంగాణ ప్రజల రుణం తీర్చుకోవాలి..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కులగణన పైన సోయి లేకుండా మాట్లాడుతున్నాడు..కాంగ్రెస్ గురించి తన స్థాయి ని తగ్గించుకుని కిషన్ రెడ్డి మాట్లాడుతున్నాడు.కులగణన చేయాలని ప్రధాని మోదీ నిర్ణయించడంతో తెలంగాణ బీజేపీ నేతలకు దిమ్మతిరిగిపోయింది..రేవంత్ రెడ్డిని ప్రధాని మోదీ హీరో చేశారు.. అందుకే బీజేపీ నేతలు బాధపడుతున్నారు..కులగణన తో దేశంలోనే రేవంత్ రెడ్డి హీరోలా నిలబడటాన్ని బీజేపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు..బీసీ బిల్లు ను గవర్నర్ ఆమోదించి రాష్ట్రపతికి పంపడం మా తొలి విజయం..

# చౌటుప్పల్ పట్టణంలో సర్వీస్ రోడ్ల వెంట ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలి



చౌటుప్పల్,మే2 (నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ మరియు మండల పరిధిలో నేషనల్ హైవే సర్వీస్ రోడ్లు అర్ధాంతరంగా ఆగిపోవడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి అయినట్లు రికార్డులు చూపించి టోల్ వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణంలో సర్వీస్ రోడ్లకు కావలసిన భూమికి నష్టపరిహారం ఇచ్చినా సర్వస్ రోడ్ల నిర్మాణం జరగడం లేదు.ఈ సర్వీస్ రోడ్ల నిర్మాణ స్థలాలలో దర్గాలు,వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయన్నారు.ఈ అక్రమ కట్టడాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోని,ఈ అక్రమ కట్టడాలను కూల్చివేరాలన్నారు.ఈ అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లపై అనేక ప్రమాదాలు జరిగి,గాయాలపాలై ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారన్నారు.ప్రస్తుతం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని హైవేపై బ్రిడ్జి నిర్మాణం కొరకు ర్యాంపు కొలతలను మార్పులు చేసి,తూర్పు వైపు పొడిగించినట్లు సమాచారం ఉంది.ఒక వర్గం ఓట్ల కోసం ఇలాంటి తప్పులు చేయడం భారతీయ జనతా పార్టీ ఖండిస్తూ,వాస్తవ కొలతల ప్రకారం సర్వీస్ రోడ్లు మరియు బ్రిడ్జి నిర్మాణం జరపాలన్నారు. సర్వీస్ రోడ్ల వెంట ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈనెల 5న (సోమవారం) ధర్నా కార్యక్రమం లో రోడ్డు బాధిత ప్రజలు, వ్యాపారులు మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొనవలసిందిగా పత్రిక ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా రమనగోని శంకర్,మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్,పట్టణ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్,మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,సురేందర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి, మునగాల తిరుపతి రెడ్డి,కాసుల వెంకటేష్,కట్ట కృష్ణ, అమృతం దశరథ,కంచర్ల వెంకట్ రెడ్డి ఉష్కాగుల నాగరాజు,పబ్బు వంశీ,నాగరాజు,వనం ధనంజయ,రిక్కల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలి





## - ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్

చౌటుప్పల్,మే 2 (నిజం చెపుతాం): రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలని ప్రముఖఅంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లో జాక్ వైస్ చైర్మన్ చేపూరి నరసింహ అధ్యక్షతన చౌటుప్పల్ డివిజన్ మాలల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రేంజర్ల రాజేష్ మాట్లాడుతూ.. మాలలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి మాల మాల చరిత్ర గురించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మాలలకు న్యాయం జరగాలంటే ఉద్యమాలే శరణమని పేర్కొన్నారు.ప్రతి మాలవ్యక్తి అంబేద్కర్ చరిత్ర చదువుకోవాలని కోరారు.ఎంపైరికల్ డేటా ప్రకారం వర్గీకరణ జరగలేదని,రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. దక్షణాది రాష్ట్రాలపై బిజెపి కన్ను పడిందని అందుకే మందకృష్ణ పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావాలని చూస్తుందని ఆరోపించారు.మాల ప్రజాప్రతినిధులు వర్గీకరణ జరిగిన స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ఉద్యమాలతోనే మాలలు హక్కులు సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ చైర్మన్ చెరుకు రామచంద్రం,మాల స్టూడెంట్ యూనియన్ మంచాల లింగస్వామి,యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కుసంగుల రాజు,నాయకులు కొంగరి నరసింహ,దొంత సత్యం,ఈద శంకరయ్య, మహేశ్వరం కృష్ణయ్య, బొంతల ఓం ప్రకాష్,సంఘం నరసింహ,జువ్వి నరసింహ,యనమల్ల నాగరాజు,పెరుమళ్ళ రవి,రాపోలు పవన్, కట్ట గాలిబ్,మంచాల నరసింహ,తగరం వెంకటేశం,వల్లమళ్ళ భాస్కర్,సోదరి రమేష్,దొడ్డి గణేష్,కట్ట రత్నయ్య,జువ్వి రఘుపతి,జువ్వి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని పునర్నిర్మాణం మాత్రమే కాదు - ఆంధ్రుల కలల పునరావిష్కరణ

## - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.



బాపట్ల (నిజం చెపుతాం)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గం నుండి బస్సులను జెండా ఊపి ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. అనంతరం పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన భోజనాలని బస్సులలోకి తానే స్వయంగా అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ..2024లో కూటమి ప్రభుత్వం రాకతో చీకట్లు పోయి వెలుగులు వచ్చాయి, నమ్మి ఇచ్చిన భూమి సద్వినియోగం అవుతోంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుతోంది. ఇప్పటివరకు రాజధాని లేని మనకు ప్రపంచ స్థాయి నగరం సిద్ధం అవుతోంది. ఇక మీద ఆంధ్రులు గర్వంగా, సగర్వంగా గుండె మీద చేయి వేసుకుని మా రాజధాని అమరావతి అని చెప్పుకునే రోజు వచ్చిందని అన్నారు.నవయుగ ఆంధ్రప్రదేశ్‌కు నవ శకానికి నాంది పలుకుతూ, అమరావతి మరోసారి వెలుగులోకి వస్తోందని అన్నారు.కూటమి పాలనలో ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతీకగా, అభివృద్ధి కాంక్షలకు మార్గదర్శకంగా అమరావతి మళ్లీ శక్తిని సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ గిరి సంకల్పం తో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో, అమరావతి గ్లోబల్ సిటీగా అవతరించి,దేశానికే తలమానికంగా తళుక్కుమంటూ ముందుకు సాగుతోంది అనడం లో ఎటువంటి సందేహం లేదు అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ, అభివృద్ధి శంఖనాదానికి వేదికగా మేమూ తోడుగా నిలుస్తామని అన్నారు.ఐదు కోట్ల ఆంధ్రుల కలలను సాకారం చేయడానికి నేడు అమరావతి పనుల పునః ప్రారంభానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీ కి హార్దిక స్వాగతం తెలియచేస్తున్నామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజుఅన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,కోతులారం,మే2,(నిజం చెబుతాం):మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు వట్టికోటి శేఖర్ జన్మదిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మునుగోడు నియోజకవర్గం ప్రముఖ పత్రిక విలేకరి సింగం కృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దువ్వా నవీన్,జక్కల మల్లేష్, కట్టకుంట్ల నరేష్,జంగిలి ప్రదీప్,జంగిలి పరుశురాం,అభిమానులు,తదితరులు, పాల్గొన్నారు.



# 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

## - కేంద్ర కార్మిక సంఘాలులి
## - కనీస వేతనం 26వేలు చేయాలని డిమాండ్



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ కచేరీపేట నిజం బ్యూరో( రామరాజు) మే 2 : మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కాకినాడ జిల్లాలో జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల సన్నాహక సమావేశం కచేరీపేట సిఐటియు కార్యాలయంలో ఎఐసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చలేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలుకై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారత దేశంలోని యావత్ కార్మికవర్గం మే 20వతేదిన సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుడు కూడా కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని, ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దుచేసిన తర్వాత భారతీయ కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ %ుు ఫైర్, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటిస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్నీ కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభాలకోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై, కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మే 20 సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తంలేకుండా భారీగా పాల్గొనడం ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మే 3 నుండి 5వ తేదీ లోపు యాజమాన్యాలకు, అధికారులకు సమ్మె నోటీసులు అందించాలని, మే 7వ తేదీన జిల్లా విస్తృత సమ్మె సదస్సును నిర్వహించాలని, మే 12 లోపు అన్ని మండలాల్లో సదస్సులను పూర్తిచేయాలని, కరపత్రాలు ద్వారా, పోస్టర్ల ద్వారా సమ్మె డిమాండ్లపై కార్మికుల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కార్యాచరణ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియుసి నాయకులు వి.వి.రమణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి...





## - 1లక్ష 10వేల రూపాయలకు మేము కోనుగోలు చేసినట్లు మా దగ్గర సంభందించిన ఆదారాలు ఉన్నాయి
## - గత 40 సంవత్సరాలుగా ఇదే ఇంట్లో ఉంటున్నాము

యాదగిరిగుట్ట: మే 02 (నిజం చెపుతాం) యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లో అగర్వాల్ మామ్ చందు కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక పత్రికా విలేకరుల ఆశ్రయించారు. అగర్వాల్ మామ్ చందు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...40మందికి న్యాయం చేయాలని కోరుతూ.. విలేకరులను ఆశ్రయించి వారి గోడు వెళ్లబోసుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శివాజీ నగర్ లో గత 20 సంవత్సరాల క్రితం అగర్వాల్ మామ్ చందు గోర్ల నర్సయ్య దగ్గర ఇంటి నెంబర్ 7-45, గల రేకుల ఇంటిని ఇంటి స్థలాన్ని 1లక్ష పది వేల రూపాయలకు కొనుగోలు చేసినట్లు అగర్వాల్ మామ్ చందు కుటుంబ వారసులు కొడుకులు,కోడళ్ళు,మనుమలు,మనుమరాలు తెలిపారు. అయితే అగర్వాల్ మామ్ చందు 2006 సంవత్సరంలో గోర్ల నర్సయ్య దగ్గర కొనుగోలు చేశాడని ఇప్పుడు కొన్న వ్యక్తి చనిపోయాడు అమ్మిన వ్యక్తి చనిపోయాడు ఇప్పుడు ఇల్లు అమ్మిన నర్సయ్య కుటుంబ సభ్యులు అగర్వాల్ మామ్ చందు కుటుంబ సభ్యులను ఇంట్లో నుండి వెళ్లి పోవాలని బెదిరిస్తున్నారని అగర్వాల్ మామ్ చందు వారసులైన (కొడుకులు శంకర్ లాల్,హనుమంత్,గణేష్, సత్యనారాయణ,చందు లాల్,రామ్ లాల్, మోతీలాల్,మోహన్ లాల్,హరికిషన్, శివకుమార్,మామ్ చందు విలేఖరులను ఆశ్రయించి వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తగిన న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ప్రస్తుతం హై కోర్టులో కేసు నడుస్తున్న కానీ ఇప్పుడు మమ్మల్నీ ఎందుకు ఇల్లు విడిచి పొమ్మని అంటున్నారు. మా తండ్రి అగర్వాల్ మామ్ చందు 1లక్ష 10వేల రూపాయలకు కోనుగోలు చేసినట్లు మా దగ్గర అందుకు సంభందించిన ఆదారాలు పేపర్లు ఉన్నాయని తెలిపారు. మొత్తం మేము అగర్వాల్ సంతానం 40మందిమి ఇదే ఇంట్లో గత 30,40, సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని ఉంటున్నాము అని 40 ఏళ్ల కింద కొనుగోలు చేసిన ఇంటిని ఇప్పుడు వచ్చి ఖాళీ చేస్తారా లేదా అని మా కుటుంబ సభ్యులని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు తెలిపారు.

# యుటిఎఫ్ - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు ప్రారంభమైన శిక్షణా తరగతులు..

## - ప్రతిరోజూ ఉదయం 8 గం నుండి 10.30 వరకు 30 రోజులు శిక్షణ



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మే2బిఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) , భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10 వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో 30 రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులు శుక్రవారం ఉదయం కాకినాడ కచేరిపేట యుటిఎఫ్ హోం లో ప్రారంభించారు.యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి ఈ క్లాసులను ప్రారంభించారు. 10 వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులు పాఠశాల తెరిచిన వెంటనే ఉత్సాహంతో క్లాసులకు హాజరు కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. వేసవి సెలవులను విద్యార్థులుఅకడమిక్ పరంగా సద్వినియోగం చేసుకోవాలన్నారుయుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ మాట్లాడుతూ వివిధ సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఈ తరగతుల్లో బోధిస్తారని తెలిపారు. కాకినాడ నగర పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి నగేష్, జిల్లా కార్యదర్శులు ఐ. ప్రసాదరావు, ఆర్. జయప్రకాష్, కె. పెద్దిరాజు, పి. గిరిధర్ , ఎన్. గోవిందరాజులు, నగర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. వరహాలు బాబు, బి. రవి శ్రీనివాస్, లతో పాటు వి. మహేష్, ఎం. కృష్ణమూర్తి, టి. విశ్వేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎస్ వర్మ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు అమృత, విద్య లతో పాటు పలువురు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.ఈనెల 31 వరకు ప్రతి రోజూ ఉదయం 8 గం నుండి 10.30 ని ల వరకు జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రకటన లో తెలిపారు.

# కిర్లంపూడి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



కాకినాడ జిల్లా కిర్లంపూడి నిజం బ్యూరో( రామరాజు ) మే 2: జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి లో కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే రహదారి పక్కన వెలసిన వనదుర్గాదేవి అమ్మ వారిని దర్శించుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తమ్ములపల్లి రమేష్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ రమేష్ గారికి సాధార స్వాగతం పలికి దర్శనం చేయించారు అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను రమేష్ గారికి అందించడం జరిగింది.అనంతరం గున్నూరు సందీప్ తన పెళ్లి మొక్కు తీర్చుకుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గంధం ప్రభాకర్, పెంటకోట శ్రీరాములు, గణేశుల నాగబాబు, కాకలేటి కోటేశ్వరరావు,చిక్కాల కల్కి భగవాన్, కాయల మణికంఠ, గుంటముక్కల చిన్న, కొలమూరి బుజ్జి, పొన్నగంటి వీరబాబు, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు

# చిలీ, అర్జెంటీనా తీరాల్లో భారీ భూకంపం...

దక్షిణ అమెరికా దేశాలైన చిలీ, అర్జెంటీనాల దక్షిణ తీర ప్రాంతాల్లో శుక్రవారం నాడు భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.4గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (%ఖు+ూ%) వెల్లడించింది. భూకంపం అనంతరం సునామీ హెచ్చరికలు జారీ కావడంతో చిలీ అధికారులు అప్రమత్తమై, తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించారు.స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9:58 గంటలకు ఈ భూకంపం వచ్చినట్టు %ఖు+ూ% తెలిపింది. అర్జెంటీనాలోని ఉషువాయా నగరానికి దక్షిణంగా 219 కిలోమీటర్ల దూరంలో డ్రేక్ పాసేజ్‌లో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతున ఇది సంభవించినట్లు ఏజెన్సీ పేర్కొంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ భూకంపం వల్ల తక్షణమే ఎలాంటి ప్రాణ నష్టం లేదా గాయాలు సంభవించినట్లు నివేదికలు అందలేదని ఏపీ వార్తా సంస్థ తెలిపింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లా డిఆర్డిఏ సంబంధిత ప్రభుత్వ అధికారుల యంత్రాంగం జమున నగర్ నివాసుల పై హామీల వర్షం. ..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 2:కాకినాడ జిల్లా డిఆర్డిఏ సంబంధిత అధికారులు అందరూ ప్రజల వద్దకే సమస్యల పరిష్కారం మరియు ఉపాధి అవకాశాలు పై భరోసా కల్పిస్తూ జమునా నగర్ ప్రజలు జీవనాధారం పాత బట్టలు వ్యాపారం మరియు తోలుబొమ్మలాట కళాకారులుకి జీవనోపాధి గురించి క్షుణ్ణంగా చర్చించినారు. ప్రభుత్వ అధికారులు మహిళలతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం అందరూ హామీల వర్షం కురిపించారు. ఓల్డ్ క్లాత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తోలుబొమ్మలాట కళాకారుల గురువర్యులు గ్రామ పెద్ద తోట బాలకృష్ణ సమక్షంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో 35 సంఘము లు,200 మంది డ్వాక్రా మహిళలు, 4గురు యానిమేటర్లు, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు మరియు ఏపీఎం జగదీశ్వరీ, వివో ఏ లు, సుగుణ హేమ నాగాదేవి విజయ, డి పీఎం లు కూడా పాల్గొన్నారు.గ్రామసభ ఓబీలు , సీసీ శాంతి జీవనోపాధి సమాచార సేకరణ, కార్యక్రమం మాధవపట్నం జమునా నగర్ నందు నిర్వహించినారు. డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మహిళలకు స్త్రీ నిధి, ఉపాధి అవకాశాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ సిబ్బంది జిల్లా యంత్రాంగం మరియు ప్రాజెక్ట్ మేనేజర్ డిపిఎం జిలాని తదితరులు అందరూ పాల్గొన్నారు.జమున నగర్ నివాసుల అందరూ జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్





గూడూరు ప్రతినిధి మే 02 నిజం చెబుతాం గూడూరు మండలంలో గురువారం రాత్రి గాలి దుమారం తో కూడిన వర్షం కురియడంతో మండలంలోని కొనుగోలు కేంద్రాలలో వడ్లు తడిసాయని సమాచారం మేరకు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు దాన్యం ఆరిన వెంటనే త్వరగా కాంటాలు చేసే విధంగా ఏర్పాటు చేయాలని తడిసిన ధాన్యాన్ని కూడా ఆరబెట్టి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు అలాగే వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు నిర్వాహకులు రైతులకు సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచి అది ధాన్యం కుప్పలపై కప్పే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అలేఖ్య రెడ్డి , సుస్మిత , మధు , వినయ్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు, నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలి

**- ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇండ్లు మంజూరు చేయాలి**

**సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 2(నిజం న్యూస్)చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇల్లు కట్టించాలని అన్నారు పూర్తిస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి పార్టీలకు అతీతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు 60 గజాల్లో ఇల్లు సరిపోయే పద్ధతిలో లేదని ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండి వారికి పెళ్లి అయి ఉంటే వారికి పరిస్థితి ఏమిటి అని అన్నారు అందులోనే కిచెన్ ,బెడ్ రూమ్, హాల్ లాంటివి కట్టిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఆ ఇల్లు కుటుంబానికి సౌకర్యం వంతంగా ఉంటుందా అనేది ఒకసారి ఆలోచించాలని అన్నారు 60 గజాలలో ఇల్లు నిర్మాణం అనేది ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేదంటే ప్రభుత్వమే ఐదు లక్షలతో లబ్ధిదారునికి ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని అన్నారు

# సోలార్ యూనిట్లను ప్రోత్సహించాలి...





**- జడ్పీ చైర్మన్ విప్పర్తి**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 1: -పియం సూర్యఘర్ పథకంపై మండల, గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించి అత్యంత ప్రయోజనదాయకమైన రూఫ్ టాప్ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను కోరారు శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో తూర్పు గోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు, ఆయా సంఘాల చైర్మన్ల అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని నాలుగు నూతన జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతని ఆయా అంశాల స్థాయి సంఘాలు సమీక్షించి, మరింత పటిష్ట, సత్వర అమలుకు అధికారులకు సూచనలు చేసాయి. ఆర్థిక, ప్రణాళిక అంశంపై చర్చలో గ్రామ పంచాయితీలకు రావలసిన స్టాంపుడ్యూటీ, సీనరేజి సర్దుబాటు చెల్లింపులను వెంటనే జరపాలని, పంచాయితీల పరిధిలో జరిగే అన్ని పనులకు తప్పని సరిగా పంచాయితీ తీర్మానాలతోనే నిర్వహించాలని సంఘాల సభ్యులు కోరారు. అలాగే ఇప్పటికే చేసిన పనులకు సత్వరం చెల్లింపులు జరపాలని కోరారు. గ్రామీణాభివృద్ధిపై చర్చలో కొత్తగా పింఛన్ల మంజూరు కోసం వేచి ఉన్న అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు మంజూరు చేయాలని, ఇందుకు సంబంధిత వెబ్ సైట్ ను ఓపెన్ చేయాలని సభ్యులు కోరారు. స్త్రీ,శిశు సంక్షేమంపై చర్చలో బాలికల రక్షణ, శారీరక, మానసిక వికాసం లక్ష్యంగా జిల్లాలో శుక్రవారం నుండి నిర్వహిస్తున్న కిశోరి వికాసం సమ్మర్ కాంపేయిన్ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులను కూడా తప్పని సరిగా భాగస్వాములను చేయాలని సభ్యులు కోరారు. సంక్షేమ శాఖల చర్చలో వివిధ సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తున్న స్వయం ఉపాధి యూనిట్ల కొరకు లబ్దిదారుల ఎంపికలో జడ్పిటిసి సభ్యుల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ చర్చలో పిహెచ్సిలలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి వైద్య సేవలకు విఘాతం లేకుండా చూడాలని సభ్యులు కోరారు. విద్య అంశంపై చర్చలో పదవతరగతి పరీక్షలలో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సాధించిన పతితాలను సమీక్షించి, ఈ సంవత్సరం మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. విద్యుత్ శాఖపై చర్చలో పియం సూర్యఘర్ పథకం ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి కుటుంబం రూఫ్ టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని ప్రయోజనం పొందేలా అవగాహన కల్పించాలని జడ్పి చైర్మన్ వేణుగోపాల రావు అధికారులను కోరారు. జిల్లాలో కాలువ మూసివేత సమయంలో చేపట్టవలసిన నిర్వహణ, మరమ్మత్తుల అవసరాలపై చర్చించేందుకు ఆ శాఖ ఎస్ఈ సమావేశానికి రాకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. స్థాయి సంఘాలు చర్చించి సూచించిన అంశాలన్నిటిపై నూతన జిల్లాల అధికారులు సత్వర చర్యలు చేపట్టి, రానున్న సర్వసభ్య సమావేశంలో వాటిని వివరించాలని జడ్పి చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్పర్సన్ బుర్రా అనుబాబు, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ సిఈఓ రామ్ గోపాల్, జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి పునఃప్రారంభ వేడుకకు వెళ్లే బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి

**- సభకు వెళ్లే ప్రజలకు ఇబ్బందిలేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించిన ప్రత్తిపాటి**





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మే:02రాజధానిలో నేడు అంగరంగ వైభవంగా జరగనున్న అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభ వేడుకకు ప్రజల్ని తీసుకెళుతున్న బస్సుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల నుంచి సభకు బయలుదేరిన బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, సభకు వెళ్లేవారికి ఇబ్బంది లేకుండా బస్సుల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తంచేశారు. అమరావతి వెళ్లే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందించాలని, మార్గమధ్యంలో బాగా నీడ ఉన్న చోట బస్సులు ఆపి విశ్రాంతి తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. బస్సుల్లో వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలని, రాజధాని సభను విజయవంతం చేసి, సంతోషంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, సిఐ రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాద్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, మద్దుమాల రవి, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, వెంకటేశ్వరరావు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రజల కోరిక అమరావతి నిర్మాణం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 2: ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పున: ప్రారంభోత్సవ నిర్మాణ పనులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చేతులు మీదుగా ప్రారంభించడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రకు ఒక మేలిమి మలుపు కానుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ పేర్కొన్నారు.ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మోహన్ వర్మ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణం నందు బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి పునర్మాణ పనులకు, 49 వేలకోట్లతో చేపట్టు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాన మంత్రివర్యులు శ్రీనా నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించడం సుబదాయకమని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమరావతి అనే రాజధాని ఉందని ప్రతి ఆంధ్రుడు గర్వంగా తలెత్తుకునేలా ముఖ్యమంత్రివర్యులు విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు సారిద్యంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, గత పాలకులు రాజధాని నిర్మాణ పనులకు అడుగడుగునా అడ్డంకులు ఎదురైనా చివరకు అమరావతి ప్రాంత ప్రజలు విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, పెనుపోతు రాము, ఎరుపెల్లి రాము, పినపోతు జీవరత్నం, సీకోటి అప్పలకొండ, పొంగా బుజ్జి, మూగు రాజు, అంబటి చిన్న, గొరుసు దుర్గారావు, చొడుపిల్లి సతీష్, చింతపల్లి తాతారావు, కోడూరు కుమారస్వామి, లూటుకుర్తి మోహన్, అమలకంటి బలరాం, పాలిక నాని, సంఘాని నాగూర్, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, ఓలేటి పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులకు మందులను పంపిణీ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.**

**- గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే.2,( నిజం న్యూస్)జాతీయ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ భాగంగా శుక్రవారం మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్, సికిల్ సెల్ అనీమియా వ్యాధిగ్రస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, సికిల్ సెల్ అనీమియా అనేక వంశాను గత రక్త రుగ్మత, సాధారణ మనిషి రక్తంలోని, ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్త నాళాల ద్వారా, శరీరమంతా ప్రయాణిస్తూ, వివిధ అవయవాలకు, ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల, ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలో, మార్పు చెందుతాయని, ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని, ఒక జన్యు సికిల్ సెల్ గాను, ఒకటి మామూలుగాను,ఉన్నట్లయితే అటువంటివారిని, సికిల్ సెల్ క్యారియర్లు వీళ్ళకి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అయితే వివాహం చేసుకున్న దంపతులు ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వీరికి పుట్టే పిల్లలు రక్త కణంలోని రెండు జన్యులు వంపు తిరిగి ఉంటాయన్నారు. ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురవుతున్నారని, తగిన చికిత్స తీసుకోకపోతే, తీవ్రమైన సమస్యలతో బాధపడు తారు అన్నారు, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు సాధారణంగా, ఆరు నెలల వయసులోప్రారంభమవుతాయని, అది ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి, భిన్నంగా ఉంటాయని కాలక్రమేన మారవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులకు మందులను పంపిణీ చేసి యు డి ఐ, ఐడి అప్లికేషన్ పోర్టల్ లో అప్లోడ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ అనిత పిడియాటిషన్, డాక్టర్ హితేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ జ్యోతి రెడ్డి పెథాలజిస్ట్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు, పురుషోత్తం, సూపర్వైజర్ నాగ బ్రహ్మచారి, ఉమాకర్ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## హన్మకొండ తెలంగాణా మైనార్టీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల నుండి మహేక్ ఫాతిమ



వేలేరు మే 2(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామానికి చెందిన సయ్యద్ మసూద్ (అడ్వకేట్ )వారి కూతురు తెలంగాణా మైనారిటీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల హన్మకొండ నుండి మొన్న విడుదల అయినా పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 529 మార్కులను సయ్యద్ మహేక్ ఫాతిమ సాధించింది. ఆమె ఐదవ తరగతి (టీఎంఆర్ఐఇఎస్ ) బాలికల పాఠశాలలో సిటు సాధించి పదవ తరగతి ఫలితాలలో మంచి ప్రతిభను కనబరచింది.వారి ప్రతిభను వారి తల్లిదండ్రులు మెచ్చుకున్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ప్రభుత్వ న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్




ఏటూరునాగారం నిజం న్యూస్ మే 2 భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూ గత రెండు నెల నుండి డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని తేదీలపై తేదీలు మారుస్తూ విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులు చాలా ఉన్నత చదువులు చదువుకోలేనటువంటి పరిస్థితి నెలకొందని వారన్నారు గత ఆరు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ 600 కోట్ల బడ్జెట్ ప్రభుత్వం విడుదల చేయక పేద మత్తు తరగతి విద్యార్థులు పూర్తిస్థాయిలో పోటీ పరీక్షలకు దూరం అవుతున్నారని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ ప్రవేట్ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలకు జరపాలని వారు హెచ్చరించారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు

## గాలి వాన బీభత్సానికి బయ్యారం అతలాకుతలం...



**-136 ఏండ్ల నాటి ముత్యాలమ్మ తల్లి మర్రి చెట్టు నేలకొరిగింది..**

బయ్యారం:మే. 02.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో అర్ధ రాత్రి గాలి, వాన బీభత్సానికి ముత్యాలమ్మ ఆలయం వద్ద 136 సంవత్సరాలుగా వున్న మర్రి చెట్టు వెర్ల తో సహా నేల మట్టమయ్యింది..ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై బారి వృక్షాలు నెలకొరగటం తో గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. ఇది ఇలా వుండగా 150 నుండి 300 వేగం తో వచ్చిన గాలి, వాన బీభత్సానికి మామిడి, వరి, మొక్కజొన్న రైతులకు అపార నష్టం కలిగింది,జగ్గుతాండ గ్రామ పంచాయతీ పరిధిలో గుర్రం రమేష్,భూక్యా అమ్మి గృహాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.కరెంటు పోల్ లు విరిగి విద్యుత్ స్తంభించింది.ఉరుములు మెరుపులతో, పిడుగులతో భూమి దద్దరిల్లింది.మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలపై, వైర్ల చెట్ల పై పడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది.దీనితో రైతులు కల్లాలు ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది.రైతులకు సామాన్య జనం గాలివాన బీభత్సానికి అతలాకుతలం అయ్యారు. మండలంలో రేకుల ఇండ్లు, గుడిసెలు గాలి దుమారానికి నేల వాలినట్లు సమాచారం.ఇల్లందు,మహబూబాబాద్ ప్రధాన రహదారి పై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.,మండలంలో ప్రాణ,ఆస్తినష్టం పూర్తి సమాచారం తెలియరాలేదు.



# ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**- మంత్రి సీతక్కకు మెమొరాండం అందజేసిన ములుగు జిల్లా ఉద్యోగుల జేఏసీ సభ్యులు.**

ఏటూరునాగారం(ములుగు) మే2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఉద్యమ కార్యాచరణలో భాగంగా, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 57 సమస్యల పరిష్కారానికి, ప్రజా ప్రతినిధులకు మెమొరాండం సమర్పించడం లో భాగంగా నేడు ములుగు జిల్లా కేంద్రంలో ములుగు శాసనసభ్యులు మరి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కి ఉద్యోగుల, గజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల, వర్కర్స్ సమస్యల పై మెమొరాండం సమర్పించడం జరిగింది. ఉద్యోగుల పెండింగ్ బిల్స్, పెండింగ్ 5 డిఎ లు, పి ఆర్ సీజ్ హెల్త్ కార్డులు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యూలరైజ్ మొదలగు 57 సమస్యలను చైర్మన్ పోలు రాజు, జేఏసీ సభ్యులు మంత్రి కి క్షుణ్ణంగా వివరించిఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి తో చర్చించి అన్ని రకాల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారికి విన్నవించడం జరిగింది. ముఖ్యంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నిలబెట్టుకోవాలని వారిని కోరడం జరిగింది.ఈ సందర్భంగా మంత్ర మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తాననీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో లో ఉన్నటువంటి 25 సంఘాల ప్రతినిధులు మరియు కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలపోలు రాజు, టిజిఇజేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు, మహమ్మద్ సర్వర్ అహ్మద్, టిటియుఅధ్యక్షులు, ఎస్ ముకుంద రెడ్డి, పి ఆర్. టి యూ తెలంగాణ అధ్యక్షులు, జి ఆదిరెడ్డి, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, కే శ్రీరంగం, జనరల్ సెక్రెటరీ, అన్నవరం రవికాంత్, సి పి ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు, మహమ్మద్ మక్బుల్ పాషా, తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు, బి. అప్పలనాయుడు, టీజీవో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, గుగులోతు రమేష్ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల అధ్యక్షులు, ఎనగందుల సునీత అంగన్వాడి టీచర్ల సంఘం అధ్యక్షురాలు, రేగా నరేంద్ర కుమార్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, పిట్టల రవి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు, మేడి చైతన్య టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి, ఇ.సదయ్య, ఇంజనీర్స్



అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, సిహెచ్ భాస్కర్ రెడ్డి, సమగ్ర శిక్షా ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు, ఎం. మధు, రాష్ట్ర కార్యదర్శి,, ఈ ఓదెమ్మ, వసతి గృహ అధికారుల కార్యవర్గ సభ్యులు, వి ఉదయ్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ, పి చంద్రశేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఎన్జీవోస్, పి. శ్రీవాణి, జాయింట్ సెక్రెటరీ , ఎం. పరం సింగ్ పబ్లిసిటీ సెక్రటరీ, టి దిలీప్ కుమార్ కార్యవర్గ సభ్యులు టిఎన్జీవోస్, గుణ తేజస్విని దేవి, జాయింట్ సెక్రెటరీ టీఎన్జీవోస్ మహిళా విభాగం, ఎం. రాజేందర్, లక్ష్మీకాంతమ్మ, ఎం.లత, ఏ. సుగుణ మొదలగు వారు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

**- అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి.మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) మే2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐ టి డి పి ఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యతపెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల





తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్ప దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణరూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు.జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చర్లు సన్మానించారు.అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు.ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, లెక్చర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు కృషి చేయాలి





**- తృప్తికి మించిన ఆస్తి ఏమీ లేదు.మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) మే2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అధికారులు ఎంత పని చేసిన వారి చేసిన పనిలో తృప్తి ఉంటే చాలని, కోట్లాది రూపాయలు సంపాదించిన తృప్తికి మించిన ఆస్తి ఏమీ లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఐటీడీఏలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు గిరిజన గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలిపాలని మంత్రి సీతక్క సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా అధ్యక్షతన ఐటీడీఏలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొనగా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ లోని ఐటీడీఏ లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గిరిజన అభివృద్ధి తోడ్పడాలని, గిరిజనుల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను నిరంతరం సమీక్ష చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఇంజనీరింగ్ శాఖ అధికారులు నిరంతరం గ్రామాలలో పర్యటించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తూ గిరిజన జీవనశైలిలో మార్పు తీసుకురావాలని కోరారు. తెలిసి తెలియని విషయాలు ఎన్నో ఉంటాయని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినప్పుడే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. అధికారులు ఎక్కడ పని చేసిన తమ ఇంటి వద్దనే పనిచేస్తున్నామని ఆలోచనతో ముందుకు సాగాలని, మంచి పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని అన్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, ఏజెన్సీ గ్రామాల ప్రజలు అన్ని తట్టుకునే శక్తి ఉన్న కారణంగానే కరోనా లాంటి భయంకరమైన వ్యాధి గిరిజన గ్రామాల ప్రజలకు శోక లేదని తెలిపారు. కోట్ల రూపాయలు సంపాదించిన ఏమి ఉండదని, తృప్తికి మించిన ఆస్తి లేదని అన్నారు. ప్రజల మనల్ని పొందిన అధికారులకు ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. రానున్న రోజులలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పాలక మండలి సమావేశం నిర్వహించడంజరుగుతుందని, ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు. ఇప్పటి నుండే ఐటీడీఏ పరిధిలోని ఆరు జిల్లాలో చేపట్టిన పనుల వివరాలను సేకరించి పొందుపరచాలని సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చూడాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 02 (నిజం చెపుతాం)శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఒ లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. జనవరి 26న మొదటి విడతలో ప్రతి మండలం నుంచి ఒక్కో గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 1300 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం 414 మంది లబ్ధిదారులు మాత్రమే నిర్మాణం ప్రారంభించుకున్నారని, వాటిలో 94 బేస్మెంట్ వరకు పూర్తి అయ్యాయని, 54 ఇళ్లకు మొదటి విడత బిల్లు పేమెంట్ అయినట్లు తెలిపారు.అందువల్ల ఎవరైతే ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభించుకోలేదో వారితో రేపు సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా మాకు ఇష్టం లేదు అంటారో వారి నుండి లిఖిత పూర్వకంగా రాయించుకోవాలని ఆదేశించారు. ఇష్టం లేని వారిస్తానంలో ఇతర పేద కుటుంబాలకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ మే 10 నాటికి పూర్తి కావాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించిన వారు 600 చదరపు అడుగులలో మాత్రమే కట్టుకోవాలని ఎవరైనా ఎక్కువ స్థలంలో ఇల్లు ప్రారంభించుకొని ఉంటే కుదించుకునే విధంగా ఒప్పించాలని లేనిపక్షంలో ఇందిరమ్మ ఇళ్లు రద్దు చేయాలని సూచించారు.రెండవ విడతలో భాగంగా ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన నివేదిక ఆధారంగా లక్ష్యం మేరకు ప్రత్యేక అధికారులు స్క్రూటినీ చేసిన జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ పి.డి. పర్వతాలు, డి. ఈ విటోభ, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినందించిన జిల్లా ఎస్పీ...



**- ఆధర్మంపై ధర్మం గెలవాలి ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 25 వేలు జరిమానా విధించడంలోనే కాక జిల్లాలోని వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష పడడంలో కృషిచేసిన ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,టి. శ్రీనివాసచారిని, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యంను శుక్రవారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...అనాదిగా అధర్మం పైన ధర్మమే గెలుస్తుంది కాబట్టి నిజాన్ని గెలిపించే బాధ్యత ప్రభుత్వ న్యాయవాదులపై ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ గుర్తు చేశారు. పోలీసు న్యాయవ్యవస్థలో బాగా పనిచేసిన అధికారులను తప్పక గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో బాగా కష్టపడి పనిచేసి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చూడాలని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా జిల్లాలోని పోలీసులు ఇంకా బాగా పనిచేసి జిల్లా న్యాయస్థానానికి, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ముత్తిరెడ్డిపల్లికి ప్రైమరీ హెల్త్ సెంటర్ మంజూరు

ఏదుల మండలం రిపోర్టర్ మే 02 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా ఏదుల మండలం ముత్తిరెడ్డి పల్లి గ్రామానికి నూతనంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ (పిహెచ్సి) మంజూరు అయ్యింది. 2.50 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని గ్రామ మాజీ సర్పంచ్ ముక్కిస నారమ్మ తెలిపారు. పీహెచ్సీ సెంటర్కు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి, సీఎం ఓ ఎస్ డి బర్ల అజిత్ రెడ్డి కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముత్తిరెడ్డిపల్లి గ్రామ బర్ల అజిత్ రెడ్డి సీఎం ఓ ఎస్ డి తన స్వగ్రామానికి అండగా ఉంటూ ఇంకా ఎన్నో అభివృద్ధి పనులకు సహకరించాలని గ్రామ ప్రజలు కోరారు. కోడేరు సింగల్ విండో చైర్మన్ బర్ల చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ అంజన్ గౌడ్, బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఎల్ల స్వామి, మహేందర్ తోపాటు గ్రామ పెద్దలు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి మైనర్ రాజ్యాంగంనకు అనుగుణంగా నడుచుకోవాలి

**- వనపర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయాధికార సంస్థ సెక్రటరీ వి.రజని గారు**

**- కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ప్రముఖ ఎమ్మెస్సార్ కోచింగ్ సెంటర్ నందు జరిగిన కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ జడ్జి గారు హాజరయ్యి మాట్లాడారు. పాలిసెట్, టీజీర్జేసీ, టీటీసీ ఎంట్రన్స్ ఎగ్జామ్ విద్యార్థుల కుడ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు, లైంగిక వేధింపులకు గాను పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయి అని తెలియజేశారు. అదే విధంగా నేటి సమాజం లో బాల్య వివాహాల పట్ల అవగాహన కల్గి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.18 సం,, లోపు బాల బాలికలకు ఇతరత్ర న్యాయ పరమైన సమస్యల పట్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం ను పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని తెలియజేశారు.కార్యక్రమం లో భాగంగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.రజనీ ఎమ్మెస్సార్ కోచింగ్ సెంటర్ సిబ్బంది న్యాయవాదులు ఉత్తరయ్య, కృష్ణయ్య మరియు వనపర్తి వినియోగ దారుల సమాఖ్య సభ్యులు, లీగల్ సర్వీసెస్ పారా లీగల్ వాలంటీర్లు రవీందర్, దయాకర్ శివప్రసాద్,మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం కుదేలైంది

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అయిన నిరంజన్ రెడ్డి**

**- కృష్ణా నదీజలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా కోసం పోరాడాలి**

**- సమీక్ష కాదు .. సాగదీత కోసమే పాలమూరులో నీటిపారుదల శాఖా మంత్రి పర్యటన**

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 02 (నిజం చెపుతాం)తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, క్రిష్ణా నదిలో తెలంగాణ నదీజలాలకు సంబంధించి న్యాయమైన వాటాకు పట్టుబట్టాలని, ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.అనేక మార్లు విజ్ఞప్తి చేస్తే దయతలచి నిన్న వచ్చినందుకు సంతోషం.90 శాతం పైగా పనులు పూర్తయినట్లు తెలుసుకుని .. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేస్తాం అని చెప్పకుండా రెండేండ్ల గడువు పెట్టడం అభ్యంతరకరం. ఏడాదిన్నరగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో తట్టెడు మన్ను ఎత్తని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి దేనికి నిదర్శనం.పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి పనులను చేపట్టకపోవడం మాతృద్రోహం కాదా ?ఉద్దండపూర్ లో కొద్దిగా మినహా మిగిలిన నాలుగు పంప్ హౌస్ లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్ లు , టన్నెళ్లు, సర్జ్ పూల్స్ బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి చేశాం.నార్లాపూర్ లో వెట్ రన్ పూర్తి చేశాం .. మిగిలినవి డ్రై రన్ కూడా పూర్తి చేశాం.ప్యాకేజీ 3 లో 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలిపోయింది .. దాని కాంట్రాక్టు ఆన్ లైన్ లో ఆంధ్రా ప్రాంతానికి చెందిన టీడీపీ ప్రముఖ నాయకుడు ఉన్నాడు .. ఆయన కుమారుడు అక్కడ ఎమ్మెల్యే ,దానిని చేయకపోవడానికి అక్కడి ప్రముఖుల వత్తిడి ఏమైనా ఉందేమో అన్నది మాకు తెలియదు.ప్రాజెక్టు కోసం 27 వేల ఎకరాలకు గాను వందెకరాలు మినహా మిగిలిన భూసేకరణ చేశాంకేవలం పాలమూరు ఫలితాలు త్వరగా అందకూడదనే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది.ఈ ప్రాజెక్ట్ మీద సమగ్ర సమీక్ష చేయకుండా ఉద్దేశపూర్వకంగా పక్కన పెడుతున్నారు.12.30 లక్షల ఎకరాలకు ఈ పథకం కింద సాగునీరు నల్లగొండ, పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు అందుతుంది.నల్లగొండకు డిండి లిఫ్ట్ ద్వారా దీని నుండి సాగునీరు అందుతుంది. ఏదుల నుండి నీళ్లివ్వడం ఖర్చుతో కూడుకున్నది అని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాం .. దానికి బదులు తక్కువ ఖర్చుతో వట్టెం రిజర్వాయర్ నుండి అఫ్ టెక్ ద్వారా గ్రావిటీ కింద నీళ్లు తీసుకెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచించాం.దీనికి రూ.80 నుండి రూ.100 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏదుల నుండే నీళ్లు తీసుకెళ్లాలని రూ.1800 కోట్ల ఖర్చుకు సిద్దం అవుతుంది.దీనిలో రూ.1300 కోట్లు టెండర్లు కూడా పూర్తి చేశారు.రూ.80 కోట్లతో అయ్యే పనులను రూ.1800 కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నారు.దీనిపై ప్రభుత్వం నిపుణుల కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్




చేస్తున్నాం.పాలమూరు పనులు పక్కన పెట్టి డిండి పనులను ఎందుకు హడావిడిగా చేపడుతున్నారు.తక్కువ ఖర్చుతో పూర్తయ్యే దానిని నీటి పారుదల శాఖా మంత్రి ఎందుకు సమీక్షించడం లేదు ?పాలమూరు రంగారెడ్డిలో నారాయణ పేట, కొడంగల్ కు గ్రావిటీతో సాగునీళ్లు ఇచ్చే టెండర్లు రద్దు చేసి కొడంగల్ ఎత్తిపోతల ఎందుకు చేపట్టారు.నదీజలాల పునంపంపిణీపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను ఈ నెల 7న ఫైనల్ చేసేందుకు కేంద్రం రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ ఉత్తర్వులపై మేము అభ్యంతరం తెలిపాం .. ఈ నీటి వాటాలో తెలంగాణ వాటాను యధాతథంగా తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుంటే తెలంగాణకు గొడ్డలి పెట్టు,దీనిమూలంగా ఆల్మట్టి ఎత్తు పెంచి 160 టీఎంసీలు నిలుపుకునేందుకు అవకాశం ఉంటుంది.దీంతో తెలంగాణకు నీళ్లు రావడం గగనంగా మారుతుంది.

# జిల్లా లో ఒక పైలెట్ మండలంగా తీసుకొని భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించాలి






**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 02 (నిజం చెపుతాం)శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు , నీట్ పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు తీసుకొని ప్రజల భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో మే 5 నుండి అన్ని జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పై మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ ద్వారా సూచించిన జాబితాను ప్రత్యేక అధికారుల ద్వారా స్క్రూటినీ చేయించి అత్యంత పేద ప్రజలను మాత్రమే లబ్ధిదారునిగా గుర్తించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు రాళ్లతో బేస్ మెట్ కట్టుకున్న లేక పిల్లర్లు వేసి ప్లింత్ భీమ్ వేసుకున్న ఆమోదించాలని కానీ 600 చదరపు అడుగుల్లోపే నిర్మించాల్సి ఉంటుందన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి డబ్బులు వెనువెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందని అందువల్ల చాలా జాగ్రత్తగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సమస్యకు పరిష్కారం ఒక్కో జిల్లాల్లో ఒక్కో విధముగా పరిష్కరించేందుకు వీలు లేదని, భూ భారతి చట్టంలో ఉన్న నిబంధన ప్రకారమే పరిష్కరించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వవపర్తి జిల్లాలో గోపాల్ పేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించడం జరిగిందన్నారు.మండలంలోని 9 గ్రామ పంచాయతీల్లో ఉన్న భూ సమస్యల పై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్దేశించుకున్న గ్రామంలో కూర్చొని ప్రజల నుండి భూ సమస్యల దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్ణిత నమూనాలో దరఖాస్తులు గ్రామంలో ముందుగానే పంచడం జరుగుతుందని వాటిని సరిగ్గా పూరించేందుకు ఇద్దరు ఉద్యోగులను సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామానికి సంబంధించిన అన్ని భూ రికార్డులు, మ్యాప్ లు వెంట తీసుకువెళ్లాలని, అప్పటికప్పుడు పరిష్కరించదగినవి అక్కడే పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పై మాట్లాడుతూ చాలా మండలాల్లో, మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల ద్వారా స్క్రూటినీ అనంతరం జాబితా తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. జాబితాను ఇంచార్జీ మంత్రి ఆమోదంతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి ఉత్తర్వు కాపీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అనాధలైన కుటుంబానికి,ఏనబై ఏడువేల ఆర్థిక సహాయం

**- గనవేని మల్లేష్ యాదవ్**



జగిత్యాల జిల్లా మే 02 ( నిజం చెపుతా%శీ%)జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన పుట్ట నర్సయ్య జమున దంపతులు ఇద్దరు మరణించడంతో వారి పిల్లలు అఖిల, (21) రాజేష్(16) శరత్ (14) అనాధలయ్యారు.. ఇట్టి విషయాన్ని జక్కుల భూమేష్ ద్వార విషయం తెలుసుకున్న యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఇట్టి విషయాన్ని జిల్లాలో ఉన్న యాదవులందరికి తెలిపి తమ వంతు సహకారాన్ని అందించి సాటి యాదవ కుటుంబానికి అండగా నిలవాలని కోరగా మానవతా దృక్పధంతో విరాళం అందించడానికి ముందుకు రాగ 87132/- అక్షరాల ఏనబై ఏడు వేల ఒక్కవంద ముప్పై రెండు ఒక్కరూపాయలను ఈరోజు ధర్మపురి మండలం నక్కల పేట గ్రామంలో బాధిత కుటుంబానికి గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషుల సమక్షంలో అందించి అండగా నిలిచిన జగిత్యాల జిల్లా యాదవ సంఘం అడహాక్ కమిటీ ముఖ్య నాయకులు..అనంతరం విరాళాలు అందించి అండగా నిలిచిన దాతలకు గ్రామ యాదవ సంఘ సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలోయాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ, అన్ని మండలాల యాదవ సంఘం అడహాక్ కమిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న సీనియర్ అసిస్టెంట్ కు గణ సన్మానం





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 02(నిజం చెపుతాం)నారాయణఖేడ్ టౌన్: నీటిపారుదల శాఖ కార్యనిర్వహక ఇంజనీర్ కార్యాలయం డివిజన్ నెంబర్ 3 నందు శివశంకర్ జూనియర్ అసిస్టెంట్ గా నారాయణఖేడ్ డివిజన్ లో తేదీ 24-7-2024 నుండి నారాయణఖేడ్ నీటిపారుదల శాఖ కార్యలయం లో విధులు నిర్వహిస్తు తోటి ఉద్యోగుల తొని అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వ వున్న ఆయన అందరి మన్ననలు పొంది తేదీ 21-4-2025 న సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి రావడం వలన ఆయన నారాయణఖేడ్ డివిజన్ నుండి సంగారెడ్డి ముఖ్య ఇంజనీర్ కార్యాలయనికి బదిలీ అయ్యారు ఆయనకు శు క్రవారము రోజున నారాయణఖేడ్ నీటిపారుదల శాఖ కార్యాలయం లో కార్యనిర్వహక ఇంజనీర్ బి.సుందర్, ఉ పకర్యనిర్వాహక ఇంజనీర్ లు విజయభాస్కర్, జలంధర్ కార్యాలయ సిబ్బంది సుప్రెండెంట్ మల్లేష్, జూనియర్ అసిస్టెంట్ లు ఎస్.అశోక్,మల్లేష్, అజ్మీర్,నాగరాజు,భాస్కర్, వర్క్ఇన్స్పెక్టర్ లు గంగారాం,మృత్యుంజయ రావు,వెంకట్ గౌడ్, డిఇఒ అరవింద్,అటెండర్లు నాగరాజు,నరసింహరాజు లు,శివశంకర్ జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న ఆయనకు తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడుకోలు పలకడం జరిగింది ఆయన ఎక్కడ వున్న ఉ ద్యోగరీత్యా ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉ ండాలని ఆయన తోటి ఉద్యోగులు కోరారు.

# భగాయత్‌లో పారిశుద్ధ్యానికి పెద్దపీట...





**- కార్మికుల నియామకానికి రంగం సిద్ధం**
**- వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక ఫోకస్**
**- కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 2 ( నిజం చెపుతాం )ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ పై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టుగా ఉప్పల్ వార్డు ఆఫీస్ లో జిహెచ్ ఎం సి అధికారులు ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ రెసిడెన్షల్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యుల సామావేశం లో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సిబ్బంది నియామకం, డస్ట్ బిన్‌ల ఏర్పాటు వంటి అంశాలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది కూడా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉప్పల్ సర్కిల్‌లోన పారిశుద్ధ్య విభాగం, వీధి దీపాల నిర్వహణకు విద్యుత్ శాఖ అధికారులతో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య సిబ్బంది నియామక ప్రక్రియ తుది దశలో ఉందని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మొదటి విడతలోనే భగాయత్‌లో పారిశుద్ధ్యం కోసం 25 మంది సిబ్బందిని నియమించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. అతి త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. రెండో విడతలో ఇంకా కావాల్సిన పారిశుద్ధ్య కార్మికుల నియామకం జరుగుతుందన్నారు. భగాయత్‌లోని వీధుల్లో చెత్త వేయకుండా కూడా ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్టుగా రజిత పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు. భగాయత్‌లోని అన్ని వీధుల్లో చెత్త డబ్బాలను ఏర్పాటు చేయనున్నట్టుగా తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కూడా సిద్ధం చేశామన్నారు. వీధి దీపాల నిర్వహణపై కూడా ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఇప్పటికే భగాయత్ లో వీధి దీపాల ను సైతం ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఎంహెచ్ ఓ రంజిత్ ,జి హెచ్ ఎం సీ ఎలక్ట్రికల్ డిఈ రవీందర్ ఏ ఈ టి ఆర్ ప్రసాద్ ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రావు సుధాకర్ రెడ్డి వంశీ దర్ రెడ్డి ,ఈగ సంతోష్, లింగంపల్లి రామకృష్ణ,చిరంజీవి రెడ్డి మహేష్,నరేంద్ర చౌదరి మనోహర్ రెడ్డి, అంజి రెడ్డి ,శివ ప్రసాద్ శుభన్ రెడ్డి సామ్ జంగయ్య పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్లను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 02 (నిజం చెపుతాం):- నిజామాబాద్ వినాయకనగర్లోని ఈవీఎం గోడౌన్ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్కు వేసిన సీళ్లను, పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉ ంటూ, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# అర్ధరాత్రి వరకు దోశ సెంటర్.. జైలు శిక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 02 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగరంలో అర్ధరాత్రి వరకు దోశ సెంటర్ తెరిచి ఉంచిన ఒకరికి న్యాయస్థానం జైలు శిక్ష విధించించినట్లు వన్ టౌన్ ఎస్ ఎచ్ ఓ రఘుపతి తెలిపారు. మాలపల్లిలో అబ్దుల్ ఆసీఫ్ అర్ధరాత్రి వరకు దోశ సెంటర్ను తెరిచి ఉంచడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని శుక్రవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్ హెచ్ ఓ వివరించారు.

# ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 02 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగరంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం గత పది సంవత్సరాల నుంచి ధన్పాల్ లక్ష్మి బాయి, విట్టల్ గుప్తా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు చెప్పారు.

# ఆలోచించి లక్ష్యం వైపు అడుగులు వేయాలి: సీపీ:-




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 02(నిజం చెపుతాం):- ఆలోచించి లక్ష్యం వైపు అడుగులు వేయాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య విద్యార్థులకు సూచించారు. ఫ్రీ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. సెల్ ఫోన్ ఎంత దూరం ఉంచితే అంత మంచిదన్నారు. మనిషిని మనిషిగా గౌరవించాలని హితవు పలికారు. పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలను ఈ సమ్మర్ క్యాంప్లో నేర్చుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.

# దళిత వర్గానికి చెందిన ఉదయ్ అనే వ్యక్తి పై దాడి



జనగాం జిల్లా మే 2 ( నిజాం చెపుతా %శీ%)చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన దళిత వర్గానికి చెందిన ఉదయ్ అనే వ్యక్తి పై బుధవారం( నిన్న )అకారణంగా దాడి చేసిన వ్యక్తులను .అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల సి ఐ కి రిప్రెటేషన్ ఇచ్చిన దళిత సంఘ నాయకులు మల్లి గారి రాజు జేరిపోతుల పరశురాములు బోట్ల శేఖర్ గాదేపక ప్రసాద్ తిప్పారపు ఉపేందర్ గడిపే రాజకుమార్ పాల్గొన్నారు.

# శ్రమను గుర్తిద్దాం. శ్రామికులను గౌరవిద్దాం




నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 02( నిజం చెపుతాం)శ్రమను గుర్తిద్దాం. శ్రామికులను గౌరవిద్దామని ప్రిన్సిపల్ జిల్లా సెషన్ జడ్జి మరియు జిల్లా లిగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ వింధ్య నాయక్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ సదస్సుకు ఆమే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షత వహించారు. నిరుపేదలు ఉన్న ప్రజలకు తక్కువ వేతనం పొందుతున్న కార్మికులకు సంవత్సరం ఆదాయము 3 లక్షలకు లోపు ఉన్నవారికి కోర్టు ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని ఆమె తెలిపారుఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా కోర్టు కేసు నడిపించగలమని తెలిపారు .కార్యక్రమంలో జిల్లా లేబర్ అధికారి మహేష్ కుమార్ పి పి. సురేష్ , శిశు సంక్షేమ అధికారి తిరుపతయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ఆశ వర్కర్స్ అంగన్వాడి భవన నిర్మాణ కార్మికులు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్: డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 02 (నిజం చెపుతాం):-మద్యం తాగి వాహనాలు నడిపిన ఎనిమిది మందికి నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ టి. నారాయణ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ పి. ప్రసాద్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముందు హాజరుపరచినట్లు చెప్పారు. ఏడుగురికి రూ. 12 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. నిజామాబాద్ లోని కంఠేశ్వర్ కు చెందిన దుప్పటి రాజశేఖర్ తండ్రి ఆనంద్ ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

# హుజూర్ నగర్ తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలోఆరవ తేదీన లక్కీ డిప్

హుజూర్ నగర్ మే 2 నిజం చెపుతాం న్యూస్
హుజూర్నగర్2025-26 విద్యా సంవత్సరానికి గాను నాన్ మైనారిటీ అడ్మిషన్స్ - లక్కీ డిప్తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల హుజూర్నగర్2025-26 విద్యా సంవత్సరానికి గాను నాన్ మైనారిటీ విద్యార్థుల కోసం లిఅడ్మిషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్నాము2025 మే 6వ తేదీ, మంగళవారం ఉదయం 9 గంటలకులక్కీ డిప్‌లి నిర్వహించబడుతుంది.

ఈ లక్కీ డిప్ కార్యక్రమంలో ఆర్ ఎల్ సిస్కూల్ కోఆర్డినేటర్, మరియు డిఎండబ్ల్యూ(జిల్లా మైనారిటీ శ్రేణి అధికారులు) పాల్గొంటున్నారుఈ లక్కీ డిప్ స్కూల్ ప్రిన్సిపల్ రెహానా మేడం ఆర్.ఆర్.సిస్కూల్ కోఆర్డినేటర్,డి ఎండబ్ల్యూ ఉపాధ్యాయులు,విద్యార్థిని యొక్క తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది కావున స్కూల్ ప్రవేశం కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి విద్యార్థి/విద్యార్థినీ మంగళవారం ఉదయం 9 గంటలకు పాఠశాలకు వచ్చి లక్కీ డిప్ లో పాల్గొనగలరు

లక్కీ డిప్ లో ఎవరైతే సెలెక్ట్ అవుతారో వారి అడ్మిషన్ సీటు కన్ఫర్మ్ అవుతుంది.

ఈ అవకాశాన్ని వినియోగించుకుని అడ్మిషన్లు పొందేందుకు అందరూ విద్యార్థినులు, వారి యొక్క తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిలక్కీ డ్రా పు పాల్గొనాలని ప్రిన్సిపాల్ రెహానా బేగం అన్నారు

# పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు అభినందించిన కలెక్టర్...



నారాయణపేట జిల్లా ప్రతినిధిమే 02 ( నిజం చెపుతాం)పదవ తరగతి ఫలితాల్లో జిల్లా అగ్రస్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారుఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో నారాయణపేట జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలా ఫెయిల్ కావడం జరిగిందో విశ్లేషించుకోవాలన్నారు. ప్రతివారం సబ్జెక్టుల వారిగా పరీక్షించుకోవాలన్నారు. డిసెంబర్ నుండి పరీక్షలు అయ్యేవరకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఉ పాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉ త్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో అభినందించి, శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ,విద్యాశాఖ అధికారి, గోవింద రాజు, మైనారిటీ అధికారి రషీద్,విద్యాశాఖ అధికారులు, ఉ పాధ్యాయులు, హెడమాష్టర్లు,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కుల సాధించిన మహేష్ బాబుకు...

**- రూ. 34వేల ఆర్థిక సహాయం.**

నేరేడుచర్ల, మే 2/ నిజం చెపుతాం న్యూస్: మండలంలోని పెంచికల్ న్న గ్రామానికి చెందిన అనాథ విద్యార్థి యడవల్లి మహేష్ బాబు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన -సందర్భంగా శుక్రవారం దాతల సహకారంతో రూ.34వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మహేష్ బాబు తల్లితండ్రులు యడవల్లి సైదులు, ప్రమీల గత కొంత కాలం క్రితం మృతి చెందగా అనాథ అయిన అతనికి గారమంలోని యువత జీడిమెట్ల రవి, బార్గవ్ సైదులు ఇద్దరూ వాట్సాప్ ద్వారా మహేష్ బాబు స్థితిగతులను తెలియపరిచారు. దీంతో విద్యా అవసరాల కోసం రూ.34వేలు దాతల సహకారంతో సేకరించి గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ గురుకుల హాస్టల్ మిర్యాలగూడలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 447/470 మార్కులతో ఉత్తీర్ణుయ్యాడు.



కార్యక్రమంలో నందమూరి బాబురావు, వల్లంశెట్ల మట్టపల్లి రావు, ఇంజమూరి వెంకటయ్య, సిద్ధపంగ సైదులు, పెండెం హరిబాబు, అల్వాల శ్రీదర్, సిద్ధపంగా సైదులు, కోడి పవన్, వెంకటనర్సు, ఏసు, రాహుల్, భుజంగరావు, నరసింహారావు తదితరులు ఉన్నారు.

# పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలవిద్యార్థులకు...

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం.**

నేరేడుచర్ల, మే 2 (నిజం చెపుతాం న్యూస్): పదో తరగతి ఫలితాల్లో మండలస్థాయి ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలను శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దిర్శించర్ల జెడ్పీహెచ్కు చెందిన విద్యార్థినీ దామరచర్ల ప్రణవి 564/600 మండల ప్రథమ స్థానం, చిల్లేపల్లి గురుకుల పాఠశాలకు చెందిన కామల్లచందు ప్రియ, నిమషకవి కీర్తనలు 563 /600 ద్వితియ స్థానం సాధించగా వారిని శాలవాలు, పూలమాలతో సత్కరించారు. అనంతరం రూ.14వేల నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుకరణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం



సీతారాంరెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి. కోశాధికారి యూసుఫ్, అంజయ్య, పూర్ణ చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, విశ్వనాథం, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, నాగార్జున తదితరులు ఉన్నారు.

# కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

**- ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.**

నేరేడుచర్ల మే, 2(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల లోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వస్ నక్షత్రం సందర్భంగా ఈనెల 3-5-2025 శనివారం ఉదయం 6-00 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కోదండ రాముడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని మనవి శ్రీ కోదండ రామాలయ కమిటీ నేరేడుచర్ల. సందర్భంగా ఈనెల 3-5-2025 శనివారం ఉ దయం 6-00 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని శ్రీ కోదండ రాముడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని మనవి శ్రీ కోదండ రామాలయ కమిటీ నేరేడుచర్ల

# సీపీఐ పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు ఎన్నిక..

**- కత్తి శ్రీనివాస్ రెడ్డి, యల్లబోయిన సింహాద్రి, నియామకం.**

నేరేడుచర్ల, మే 2 (నిజం చెపుతాం న్యూస్):: నేరేడుచర్ల మండల సీపీఐ పార్టీ పట్టణ, మండల కార్యదర్శులుగా కత్తి శ్రీనివాస్ రెడ్డి, యల్లబోయిన సింహాద్రిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నుట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల మండలంలో పేరుకపోయిన అనేక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నుకోబడిన సీపీఐ మండల, పట్టణ కమిటీ బాధ్యులు సమస్యలపై అద్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి అధికారుల



దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనర్హులకు ఇచ్చిన రేషన్ కార్డులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

# తాపీ మేస్త్రి లక్ష్మయ్య కుటుంబాన్ని ఆదుకొంటాము



**- ఏఐటీయూసీ నాయకులు**

గరిడేపల్లి మే 2 (నిజం చెపుతాం) ఏఐటియుసి నాయకులు తాపీ మేస్త్రి కామ్రేడ్ లచ్చి మల్ల లక్ష్మయ్య మేస్త్రి గురువారం రోజున జరిగిన మేడే కార్యక్రమంలో పాల్గొని, అబ్బిరెడ్డిగూడెం గ్రామం నుంచి హుజూర్నగర్ వై పు వెళు ుండగా అప్పన్నపేట వద్ద లారీ ప్రమాదం జరిగి మరణించిన లక్ష్మయ్య బౌతిక దేహాన్ని ఏఐటీయూసీ నాయకులు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లక్ష్మయ్య మరణం చాలా బాధాకరం అని భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరనిలోటు అని ఏఐటీయూసీ సంఘంలో చురుకుగా పాల్గొనే వ్యక్తి కామ్రేడ్ లక్ష్మయ్య అని వారి కుటుంబానికి ఏఐటీయూసీ ఎల్లపుడు అండగా ఉంటుందని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి యడవల్లి వెంకటేశ్వర్లు, షేక్ పెద్ద మస్తాన్, ఆనందరావు, తిరపయ్య, వీరయ్య, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా -ఎర్రజెండా...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

గరిడేపల్లి మే 2 (నిజం చెపుతాం) ఓట్లకోసం సీట్ల కోసం కాకుండా ఎల్లపుడు పేదలకు అండగా ఉండేది సిపిఐ పార్టీ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రోజు గరిడేపల్లి మండలం లోని కొండాయిగూడెం గ్రామం లో ఈ రోజు జరిగిన సిపిఐ శాఖా మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను సర్పంచ్ లు గా ఎంపీటీసీ లు గా గెలిపించుకోవడం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చునని, కమ్యూనిస్టులు అయితే ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. అంతకు ముందు ఎర్రజెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల



అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, బందు రామయ్య, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, దైద ఏసుపాదం, కొమ్ము వెంకన్న, కర్నె సైదిరెడ్డి, కుందూరు గోపిరెడ్డి, కీసర గోపయ్య, దానెలు, నాగేశ్వరావు, తాళ్ల తిరపయ్య, మెండే లింగరాజు, షైక్ పీరసాహెబ్, నబి, పోకల ఆంజనేయులు, నందిపాటి కాశయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోరుకునేది తెలుగుదేశం పార్టీనే

**- టిడిపి గరిడేపల్లి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య**

గరిడేపల్లి మే 2 (నిజం చెపుతాం) పేద ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని కోరుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. శుక్రవారం రోజు మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ సభ్యత కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి అనూహ్య స్పందన లభిస్తోందని, ఇతర పార్టీలోని నాయకులు కూడా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారన్నారు. త్వరలో వార్డు స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ పునర్నిర్మాణం చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జాల నాగేశ్వరరావు, బండ్ల ప్రభాకర్, బండ్ల ప్రమీల,



గంధం నారాయణ, గంధం అలివేలి, కొప్పెర సుబ్బయ్య, కొప్పెర సైదమ్మ, ఎల్లబోయిన వీరబాబు, కీసరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమం

గరిడేపల్లి మే 2 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కట్ట వారి గూడెం గ్రామంలో వడదెబ్బ గురించి అవగాహన కల్పించడం జరిగింది. శుక్రవారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో ఓ ఆర్ ఎస్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా ప్రజలు వారి పనులను ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత తమ పనులను చేసుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఎండలకు బయట కు వెళ్లకూడదన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. బయటకు వెళ్ళినప్పుడు గొడుగు, టోపీ రుమాలు ధరించాలన్నారు. ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు.నీటిని ఎక్కువగా తాగాలన్నారు. మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు తాగాలన్నారు. కూల్ డ్రింకులకు, ఆల్కహాల్ కు దూరంగా ఉ ండాలన్నారు. గ్రామాలలో ఓ ఆర్ ఎస్ పాకెట్లను ఆశా కార్యకర్తల వద్ద



అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. అంజయ్య గౌడ్, ఎల్ టి ఉపేందర్, ఏఎన్ఎం లు కవిత అరుణ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతోనే కల్మలచేరువు గ్రామ అభివృద్ధి

**- హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానకయ్య**

గరిడేపల్లి మే 2 (నిజం చెపుతాం) మంత్రి ఉత్తమ్ సహకారంతో శాంక్షన్ అయిన కల్మలచేరువు -చేవ్వారిగూడెం- దిర్శించర్ల బి.టి రోడ్ పనులను హుజుర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానకయ్య ప్రారంభించారు. శుక్రవారం రోజు జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం వల్ల గ్రామ ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగం అని, మంత్రి ఉత్తమ్ కు గ్రామ ప్రజలు ఎంతో ఋణపడి ఉన్నారని తెలిపారు. ఈ రోడ్డు పనులు ప్రారంభం అయినందుకు రైతులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి మంత్రి ఉత్తమ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గారిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాను, మాజీ జడ్పీటీసీ బచ్చలకూరి మట్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణ రెడ్డి, ముత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ నట్టే విజయ్, నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణ, మాజీ వర్డ్ నెంబర్ లు రమ్య



అనిల్

రెడ్డి, ప్రేమ్ కుమార్, రవీందర్ రెడ్డి, నట్టే శ్రీదేవి నర్సింహా రావు, నర్సయ్య, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి రెడ్డి, భిక్షపతి, ఖమ్మం సైదిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, బొల్లగాని నాగేష్, మాధవ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, గిరి, బాబా, రాములు, రవి, జనార్దన్ చారి, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులు పొదిల సోములుకు ఘన నివాళి

**- పార్థివ దేహం పై అరుణ పతాకం ఉంచి ఘన నివాళులర్పించిన మండల సిపిఎం కార్యదర్శి అనంత ప్రకాష్**

పాలక వీడు మే 2( నిజం చెబుతా న్యూస్ )పాలకీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పొదిల సోములు (90) అనారోగ్యంతో మృతి చెందగాఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ సోములు వారి పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి సోములు విశేష కృషి చేశారని ఆయన కొనియాడారు ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తో పాటు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ నాయకులు మాతంగి ఏసురత్నం ఒంటెపాక చంద్రయ్య మీసాల సోములు మాత్రం విశాఖ తదితరులు పాల్గొన్నారు



## నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన

### - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు



నిజం చెపుతాం న్యూస్, నేలకొండపల్లి. మే 02 ( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గం ప్రతినిధి )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నెలకొండపల్లి మండలం నేలకొండపల్లి లో గత అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి మార్కెట్ లో ఆరబోసిన ధాన్యం కొంతమేర తడిచిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెంటనే స్పందించి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడాతు, రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైస్ మిల్లులలో కాళీ లేకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యం తరలించడం లో కొంత జాప్యం జరిగిందని ఆయన అన్నారు. ధాన్యం ఆరబోసిన రైతులు పడుతున్న ఇబ్బందిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం తో ఆయన ఉన్నత అధికారులతో మాట్లాడి ధాన్యం తరలించేందుకు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. రెండు మూడు రోజుల్లో మార్కెట్ లో కాటాలు వేసిన ధాన్యం మొత్తం మిల్లులకు వెళుందని సీతారాములు చెప్పారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని తడిచిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలోమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయకులు కొడాలి గోవింద రావు, నల్లాని మల్లికార్జున్, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ ఫలితాల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత

### - సింగరేణి విద్యార్థుల అద్భుత ప్రతిభ
### - విద్యార్థులను అభినందించిన జిఎం దుర్గం రామచందర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలోని సింగరేణి పాఠశాల 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ్ చందర్ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 61 మంది విద్యార్థులకు గాను 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 97% సాధించడం సంతోషంగా ఉందన్నారు. 552 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన కే తేజశ్రీ ని,543 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన టి సాయి చరణ్ ను మరియు 500 లకు పైగా మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులను విద్యార్థులను అభినందిస్తూ మున్ముందు ఇంకా పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరాలి అన్నారు. ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్ రమేష్ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కళ్యాణి,ఉపాధ్యాయులు ఎం కృష్ణ బాబు,రాజసింహ, లలిత, మమత, స్రవంతి మరియు ఎం చత్రు నాయక్ పాల్గొన్నారు.

## ఆడపిల్లల్ని పుట్టనిద్దాం, పెరగనిద్దాం, ఆడపిల్లె ఇంటి మణి దీపం



బోనకల్, మే 2 నిజం చెపుతా%శీ%: మా ఇంటి మణిదీపం కార్యక్రమం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో నిర్వహించారు. గ్రామంలోని గండేపల్లి అనూష, గోపాల్ రావు దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించింది. దంపతుల ఇంటికి వచ్చిన తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, సిడిపిఓ బాల త్రిపుర సుందరి,మండల హెల్త్ సూపర్వైజర్లు శోభారాణి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు సుజాత, రమాదేవి ఆడపిల్ల పుట్టుక వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, కుటుంబ సభ్యులు ఇంటిని అందంగా అలంకరి%శీ%చారు. ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం అనూష, గోపాల్ రావు దంపతులను ఘనంగా సత్కరించారు. చిన్నారి అనన్యకి ఆశీర్వాదనం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని అనూష దంపతులకు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆడపిల్లల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ,శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు .సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లలను రక్షించుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .తద్వారా నేడు సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్ష%శీ% వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సుజాత ,రమాదేవి గిర్దావర్ మైథిలి, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత ,అంగన్వాడి టీచర్లు షేక్ చాంద్ తార, విజయలక్ష్మి, ఏఎన్ఎం జయమ్మ ,సాయి లక్ష్మి, ఆశా కార్యకర్త అరుణ , గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సంధవేని పవన్ యాదవ్ ను సన్మానించిన జిల్లా మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్



జన్నారం , మే 2 , (నిజం న్యూస్) జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన పవన్ యాదవ్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. బిజెపి పార్టీలో చురుగ్గా పాల్గొనాలని సూచించడం జరిగింది మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని అన్నారు మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు వరవెల్లి రఘునాథ్ జన్నారం మండల అధ్యక్షులు మధుసూదన్ రావు కిసాన్ మోర్చా అధ్యక్షులు బెడద గోపాల్ జిల్లా కార్యదర్శి కొంత శంకరయ్య మండల ప్రధాన కార్యదర్శులు ఎరుకల రమేష్ గౌడ్,బుర్ర గడ్డ జగన్ ఎస్టీ మోర్చా అధ్యక్షులు బోడ తిరుపతి వాసాల నరేష్, గూడ గంగాధర్,మహేష్ రేండ్లగూడ బూత్ అధ్యక్షులు వేయికండ్ల రవి చారి పాల్గొన్నారు

## పోలీస్ సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకొండి

### - తలమడుగు మండల ఎస్సై అంజమ్మ




తలమడుగు మే 02( నిజం చెపుతాం ప్రతినిధి ): పోలీసులు మీకోసం లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో పోలీస్ సమ్మర్ క్యాంపు ను నిర్వహించడం జరుగుతుంది అని ఈ అవకాశాన్ని విద్యార్థులు యువతీ యువకులు వినియోగించుకోవాలని తలమడుగు మండల ఎస్సై అంజమ్మ తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంపు మండలం లో గల విద్యార్థులు యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువతీ యువకుల్లో గల క్రీడా నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు యోగ కరాటే ఖోఖో వాలీబాల్ క్రీడాలను వారికి అందించాలి అనే ఉదేశ్యం తో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందనీ 14 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు వచ్చే సోమవారం నుండి ఈ క్యాంపు మొదలు అవుతుందని ఉదయం 7 గంటల నుండి 8.30 వరకు వివిధ క్రీడాలలో మెలకువలు నేర్పించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు తలమడుగు పోలీస్ స్టేషన్ లేదా జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ ను సంప్రదించాలని తెలిపారు..

## రైతు నమోదు, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం అమలు...


### - వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి వీడియో కాన్ఫెరెన్సు ద్వారా వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ




బోనకల్, మే 2. నిజం చెపుతా%శీ%:మండల పరిధిలో బోనకల్ రైతు వేదిక నందు ఫార్మర్ రిజిస్ట్రీ, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురించి దృశ్య శ్రవణ మాధ్యమం(వీడియో కాన్ఫెరెన్స్) ద్వారా వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ రైతులకు సులువుగా అందుబాటులో ఉండటానికి రైతు భూముల వివరాలు అన్ని ఒక దగ్గర అనుసంధానించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. జిల్లా లోని అందరూ రైతులు మొబైల్ యాప్ ద్వారా కానీ వెబ్ పోర్టల్ ద్వారా కానీ వ్యవసాయ విస్తరణ అధికారులు వారి క్లస్టర్ పరిధిలో గల అన్ని గ్రామాలలో క్యాంపు ను చేపట్టడం జరుగుతుంది.ఈ రైతు నమోదు ప్రక్రియ ఈ నెల 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అగ్రి స్టాక్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందిదని అదే విధంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, సాంకేతిక సలహాలు మెలకువలు రైతులకు ఈ కార్యక్రమాల ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్ , సహాయ వ్యవసాయ సంచాలకులు, మధిర స్వర్ణ విజయ చంద్ర , మండల వ్యవసాయ అధికారులు పి. వినయ్ కుమార్ (బోనకల్), ఎస్. మానస (చింతకాని), కె. సాయి దీక్షిత్(మధిర), టి. వేణు యాదవ్ (ముదిగొండ), బి. సాయి శివ(ఎర్రుపాలెం) వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### - 30000 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి




తలమడుగు మే 02( నిజం చెపుతాం ప్రతినిధి): తలమడుగు మండలం లచ్చంపూర్ గ్రామంలో నీ నిరుపేద కుటుంబానికి చెందిన సారంగుల రమేష్ కుమార్తె దీక్షిత అనారోగ్యం తో బాధపడుతు ఇటీవల హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంది ఈ విషయం తెలుసుకున్న గణేష్ రెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ సహకారంతో దిక్షిత కు 30000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు సారంగుల రాజేశ్వర్ జంగు పటేల్ ఆనందరావు వెంకన్న యాదవ్ రాకేష్ రావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు

## చిన్నూరి సంపత్ కొనుగోలు చేసిన కొత్త కారును ఆవిష్కరించిన తుళ్లూరి బ్రహ్మయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం టాటా షోరూంలో టాటా నెక్సా కారును ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత తుళ్లూరి బ్రహ్మన్న ఈ రోజు తన అభిమాని చిన్నూరి సంపత్ కొనుగోలు చేసిన కొత్త కారును తాను అభిమానించే నాయకుడు తుళ్లూరు బ్రహ్మయ్య చేతుల మీదుగా ప్రారంభించాలని కోరారు . బ్రహ్మన్న షోరూం కు స్వయంగా వచ్చి సంపత్ కు కారు తాళాలు అందించి కేక్ కట్ చేసిన అభిమాన నేత..... తన నూతన కారును ప్రారంభించారు బ్రహ్మయ్య సంపత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు దీంతో చిన్నూరి సంపత్ సంతోషం వ్యక్తం చేశారు. కార్ షోరూం యజమాన్యం చిన్నూరు సంపత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సంపత్ కుటుంబ సభ్యులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా కొల్లూరి స్వామి




తలమడుగు మే 02( నిజం చెపుతాం ప్రతినిధి ): నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా తలమడుగు మండలం ఖోడదు గ్రామానికి చెందిన కొల్లూరి స్వామి నియమితులయ్యారు ఇటీవల కాలంలో స్వామి చేపడుతున్న సేవా కార్యక్రమాలను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు గుర్తించి ఈ అవకాశాన్ని తనకు అందించడం చాలా సంతోషం అని కొల్లూరి స్వామి తెలిపారు. స్వామి మాట్లాడుతూ తన మీద నమ్మకం తో రాష్ట్ర సభ్యునిగా నియమించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనలను పర్యవేక్షించడం దర్యాప్తు చేయడం మరియు రాష్ట్ర కమిటీ కి నివేదించడం మానవ హక్కుల రక్షణ మరియు ప్రోత్సాహానికి అవసరమైన చర్యలు తీసుకోవడం.మానవ హక్కుల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు

## కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయం శుభ పరిణామం.

### - తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 02 (నిజం చెపుతాం)దేశవ్యాప్తంగా, జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కుల గణన కూడ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం శుభ పరిణామం అని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి ప్రత్యేక ధన్య వాదములు తెలిపారూ. శుక్రవారం భైంసాలోని తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ,కొనసాగుతున్న, బీసీల పోరాటానికి ఇది ఒక చారిత్రాత్మక విజయమని అన్నారు. త్వరలో చేపట్టనున్న, కులగణన చట్ట బద్ధంగా, శాస్త్రీయంగా,పారదర్శనీయంగా, సంపూరంగ, పటిష్ఠంగా, ఎలాంటి రీ సర్వేలకు అవకాసం ఇవ్వకుండ ఉండాలనీ అయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యమైన కుల గణన పై నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, భారత ప్రధాని నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలిపారు. అదే విదంగా రానున్న స్తానిక ఎన్నికలల్లో బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని, రానున్న రోజుల్లో బీసీలకు చట్ట సభలో 50. శాతం రిజర్వేషన్ల అమలు జరిపి బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, అన్ని రంగాల్లో బీసీలకు సామజిక న్యాయ కోణంలో అన్యాయం జరగకుండా భవిష్యత్తు లో ఎలాంటి అనుమానాలకు, అవకాశం లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈయన వెంట బీసీ నాయకులు, లక్ష్మణ్, గంగాధర, సాయన్న, సిన్నన్న, రాజన్న బోజన్న తది తరులు పాల్గొన్నారు

# మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావుని కలిసిన రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎం ఐ జి కాలనీవాసుల సమస్యలపై మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావుని కలిసిన నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్. ఈరోజు భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ మరియు జిల్లా ఉ పాధ్యక్షులు, శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు తోపుకొండ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిహెచ్ఎల్ ఎంఐజి కాలనీ వాసులతో కలిసి ఈరోజు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుని కలిసి బీహెచ్ఈఎల్ నిర్మించతలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని యాజమాన్యంతో మాట్లాడి అట్టి నిర్మాణాన్ని నిలిపివేసి అందరికీ ఆమోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ఎంపీ కి విన్నవించుకోవడం జరిగింది ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రఘునందన్ రావు నేను బిహెచ్ఎల్ సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని తప్పకుండా ఎంఐజి వాసులకు న్యాయం జరిగే విధంగా మాట్లాడుతానని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నారాయణరావు, జనార్దన్ రెడ్డి, రాములు, పెంటయ్య గౌడ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టం అమలులో భాగంగా మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు

– రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 02 (నిజం చెపుతాం) కలెక్టరేట్ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌లతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ (ఎంసీఆర్ ఎచ్ఆర్డీ) నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 12,759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్రవ్యాప్తంగా రాబోయే సదస్సుల్లో సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, ప్రతి దరఖాస్తును మే నెలాఖరులోపు పూర్తిగా పరిశీలించి, జూన్ 2 నాటికి పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రజలకు సాయం చేసేందుకు గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూముల్లో పోజిషన్ ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పట్టాలు ఉండి పోజిషన్ లేకపోయినా, తగిన దశల వారీగా పరిశీలన చేయాలని అన్నారు.

మే 5న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు విస్తృత చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగు నీరు, పారిశుధ్యం, మెడికల్ క్యాంపులు, విద్యుత్ సరఫరా కల్పించాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ప్రశ్నా పత్రాల రక్షణ కోసం సీసీ కెమెరాలు, పోలీసు భద్రత కల్పించాలని, మధ్యాహ్నం 1.30 తర్వాత గేట్లు మూసి, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోనికి అనుమతించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మంజూరైన 51 వేల ఇండ్లలో 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే మొదలయ్యాయని, మే 10 నాటికి ఇంటి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్హుల జాబితా ప్రకటించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సమయానికి అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

భూ సేకరణ కింద ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేయాలని, భూ సర్వే, ఆర్ఎస్ఆర్ ఎక్సెస్ సమస్యలను పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. అసైన్డ్ భూముల విక్రయాలపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం కింద దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని, అధికారుల సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. నీట్ పరీక్షపై గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల సమాచారం పత్రికలు, మీడియా ద్వారా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు.




ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఏ డి సర్వ్ అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



**– సిఐ వేణుగోపాల్ రావు..**

మాడ్గుల మే 02 (నిజం చెపుతాం): మాడ్గుల పోలీసు సిబ్బంది శుక్రవారం ఉదయం అందుగుల గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా ఒక ట్రాక్టర్ అనుమానస్పదంగా వాళ్లకు ఎదురుగా రావడంతో అట్టి ట్రాక్టర్ను ఆపి పరిశీలించగా ఆ ట్రాక్టర్ యొక్క ట్రాలీ నందు ఇసుక నింపబడి ఉన్నది అట్టి ఇసుక అనుమతుల గురించి డ్రైవర్ ను అడగగా అతను తన వద్ద ఎటువంటి అనుమతులు లేవని ఇసుకను అందుగుల వాగు నుంచి దొంగతనంగా తీసుకొస్తున్నామని చెప్పాడు అని సీఐ వేణుగోపాల్ రావు తెలిపారు.అట్టి ట్రాక్టర్ నెంబర్ పరిశీలించ టీఎస్ 07 జెవై 1497 గా ఉన్నది, ట్రాక్టర్ ట్రాలీ టీఎస్ 06 ఈఈ 0488 గా వున్నాయి.అతని వివరాలు అడగగా అతని పేరు కొప్పుల చెన్నయ్య నివాసం:అందుగుల గ్రామం మాడ్గుల మండలం అని తెలిపాడు.ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనముగా రవాణా చేస్తున్న అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ రావు చెప్పారు.

# బాలికల భవిష్యత్ కి బలమైన బాట బాలశక్తి

**– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 02 (నిజం చెప్పుతాం) కలెక్టరేట్

బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ సంస్థలోరాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజినల్ డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణ ఆహ్వానం మేరకు శు క్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న 'బాలశక్తి' కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్, ఫైనాన్షియల్ లిటరసీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎక్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు. బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం, వెల్నెస్, ఆర్థిక అవగాహన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, బాలికలకు పోషకాహారం, కళ్లద్దాలు, అవసరమైన వైద్యసాయం అందించినట్లు పేర్కొన్నారు. బాలికల్లో ఆర్థిక, సాంఘిక అవగాహన, క్రమశిక్షణ పెంచేందుకు జిల్లాలోని ప్రముఖ బ్యాంకులకు, ప్రభుత్వ రంగ సంస్థలకు, చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులు సందర్శించినట్లు తెలిపారు. కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి స్కిల్ కోర్సులు అమలు చేస్తున్నామని తెలిపారు. నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలల




విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడంతో వారికి విశేష అనుభవం లభించిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ డైరెక్టర్ రమేష్, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ, జిల్లాల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# షాద్ నగర్ మున్సిపాలిటీ 22వ వార్డు సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ మే 2 (నిజం చెపుతాం )బీ రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో ఈరోజు 10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే గారికి షాలువ కప్పి, బొకే ఇచ్చి సాధర స్వాగతం పలికారు. స్థానిక కౌన్సిలర్ తో కలిసి ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి,పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని 28 వార్డులలో ఇక్కడ ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు, అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోనే ఉ ంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత, షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగునూరు విశ్వం, షాద్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు అగునూరి భస్వ0, శ్రీశైలం గౌడ్,నడి కూడా యాదగిరి యాదవ్,ఇబ్రహీం, పెద్దరాజు, అందేమోహన్, జయప్రకాష్, ముబారక్, నలమోని శ్రీధర్, అర్జున్ లక్ష్మణ్, వెంకటేష్ యాదవ్,బీరయ్య, రోమియో రమేష్, కృష్ణారెడ్డి, విజయ్, కిందిబాయి మహేందర్, వంటల శీను, మంగలి సురేష్, మంగలి శీను, మహేష్ యాదవ్, శ్రీనివాస్ కుమ్మరి, వర్కల నరసింహులు, కాలనీవాసులు



సరోజనమ్మ, మైసమ్మ, మరియు మున్సిపల్ ఏ ఈ సాయి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, మున్సిపల్ జవాన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# టప్పాచ బుత్ర సీఐగా అభిలాష్...



గండిపేట్, మే 2 (నిజం చెపుతాం): టప్పా ఛ బుత్ర సీఐగా అభిలాష్ శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సీఐ రాములు బదిలీ అయ్యారు. ఆస్థానంలో అభిలాష్ ఇన్స్పెక్టర్గా పదవి బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా సిఐ అభిలాష్ మాట్లాడుతూ నేరం చేస్తే ఊరుకునేది లేదని, ఎంత పెద్ద వారి పైన అయిన కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. స్థానిక నాయకులు పలువురు సిఐ అభిలాష్ ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాసం పథకం ఆన్ లైన్ దరఖాస్తుల ఫారాలను వార్డు- మండల కార్యాలయంలో అందజేయాలి: తహసిల్దార్ దండు అహల్య...

గండిపేట్, మే 2 ((నిజం చెపుతాం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మీసేవ కేంద్రాల్లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ హార్డ్ కాపీలను జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో గాని, గోల్కొండ మండల కార్యాలయంలో గాని వెంటనే అందజేయాలని గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య తెలిపారు. గోల్కొండ మండల కార్యాలయంలో తహసిల్దార్ రాజీవ్ యువ వికాసం పథకం కు సంబంధించిన దరఖాస్తుల స్క్రూటీని ప్రక్రియను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. మండల పరిధిలోని మీసేవ కేంద్రాల ద్వారా, ఆన్ లైన్ ద్వారా మొత్తము మైనార్టీ కార్పొరేషన్ కింద 2854 దరఖాస్తులు చేసుకోగా అందులో హార్డ్ కాపీలు కేవలం 1065 మాత్రమే వచ్చాయని, బీసీ కార్పొరేషన్ కింద 371 గాను 241 దరఖాస్తు హార్డ్ కాపీలు వచ్చాయని, ఎస్సీ కార్పొరేషన్ కింద 34 గాను 29 వచ్చాయని, ఎస్టీ కార్పొరేషన్ కింద 318 గాను 193 దరఖాస్తుల హార్డ్ కాపీలు వచ్చాయని తెలిపారు. మొత్తం 3577 దరఖాస్తులకు గాను కేవలం 1528 దరఖాస్తు హార్డ్ కాపీలు అందాయని తహసిల్దార్ పేర్కొన్నారు. ఎవరైతే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారో, అట్టి దరఖాస్తుదారులు తమ హార్డ్ కాపీలను జిహెచ్ఎంసి వార్డు





కార్యాలయంలో గాని, మండల ఆఫీసులో గాని శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు అందజేయాలని వారు కోరారు.

# పటేల్ నగర్ బిలాల్ మజీద్ లైన్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: మే 02( నిజం చెబుతాం)ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి బిలాల్ మజీద్ గల్లీలలో పర్యటించి స్థానికంగా డ్రైనేజీ సమస్య ఉండడంతో సంబంధిత సిబ్బందిని పిలిపించి క్లీన్ చేయించడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత సిబ్బందితో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు డ్రైనేజీలో వ్యర్థాలను తొలగించాలని,స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలియజేశారఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సలీమ్, షానూర్,సమీర్,ముక్రం, నవాజ్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు